ANDHRA JYOTI VIJAYAWADA. Regd, No. H 542

ఉదయం ★★★ Telephone 4343

చందా రేట్లు

| | ఏజెంట్ ద్వారా రు.పై. | పోస్టుద్వారా రు. |
|---|---|---|
| ఒక మాసానికి | 4-62 | 5-34 |
| మూడు మాసాలకు | 13-86 | 16-02 |
| ఆరు మాసాలకు | 27-72 | 32-04 |
| సంవత్సరానికి | 55-44 | 64-08 |

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

12-1669

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
వెల : 40 పైసలు

సంపుటి 12 :: సంచిక 62 | విజయవాడ, సెప్టెంబరు 2, 1971 గురువారం | 6 పేజీలు :: 15 పైసలు

# మునిసిపాలిటీల ఆర్థికావసరాల పరిశీలనకు 'ఫైనాన్స్ కమిషన్'

## ఏర్పాటుచేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి ఉన్నతాధికార సంఘం సిఫారసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 1—

స్థానిక సంస్థల ఆర్థిక అవసరాలను గురించి నిర్ణీత సమయాలలో సమీక్షించేందుకు "పురపాలక సంస్థల ఫైనాన్స్ కమిషన్"ను నియమించాలని పురపాలక సంస్థల ఆర్థిక వ్యవహారాల పరిశీలనకు ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార సంఘం సిఫారసు చేసింది.

ఉన్నతాధికార సంఘానికి శ్రీ పి. నరసింహం అధ్యక్షుడు.

ఫైన సూచించిన ఫైనాన్స్ కమిషన్‌ను నియమించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆయా మునిసిపల్ ప్రాంతాలలో నివసించే ప్రజలకు తలా ఒక్కింటికి అయిదు రూపాయల రేటున, హైదరాబాద్ కార్పొరేషన్‌తో సహా మునిసిపాలిటీ లన్నింటికి గ్రాంట్లు ఇవ్వాలని ఉన్నతాధికార సంఘం సూచించింది.

పట్టణాల అభివృద్ధికోసం, జాతీయ వ్యవసాయక పరపతి సంస్థ పద్ధతిలో డిస్ట్రక్టిక ప్రాతిపదికపై నిధి సంస్థను ("అర్బన్ ఫండ్") ఏర్పాటు చేయాలని కూడా శ్రీ నరసింహం కమిటీ సూచించింది.

అలాగే రాష్ట్ర స్థాయిలో ఈ పండ్ నిర్వహణకుగాను పట్టణాభివృద్ధి బ్యాంకిని నెలకొల్పాలని కూడా సూచించింది.

ఈ ఉన్నతాధికార సంఘం నివేదిక 332 పైజీ పేజీలు వుంది. నివేదికను శ్రీ నరసింహం నిన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి సమర్పించారు.

ఈ కమిటీని 1970 నవంబర్‌లో ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. పట్టణాభివృద్ధి గురించి, మునిసిపాలిటీల ఆర్థిక స్థితిగతుల గురించి పరిశీలించి అందనా వేయ మని ప్రభుత్వం ఈ కమిటీని కోరింది.

రాష్ట్రం ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పుంచుకుని పట్టణ ప్రాంతాల క్రమాభివృద్ధికి వనరుల పేకరణకు పథకం రచించి సూచనలు చేయమని కమిటీని కోరి వుంది.

ఈ కమిటీలో రిటైర్డ్ ప్లానింగ్ సెక్రటరీ, అధ్యక్షుడు అయిన శ్రీ నరసింహం కాక, మిగతా సభ్యులు: శ్రీయుతులు ఎస్. ఆర్. శంకరన్, ఎం. లీలకాంతన్, ముత్తాలిల్, వి హెచ్. హనుమయ్య, ఉమారెడ్డి, మోహన్ వి. షాబీర్.

మునిసిపాలిటీలు తాము ఆత్మగౌరవంగా స్వయం శక్తిపై ఆధారం పడగలమని భావించినట్లయితే, సర్దుత కాలానికి అత్యవసర పరిస్థితుల నిర్వహణకుఅయ్యే ఖర్చులను అదుకునేందుకు వాటికి ఉగిన వనరుల హామీ యివ్వవలసి వుంటుందని కమిటీ భావించింది. సుమారు అయిదేండ్లపాటు ఇట్టి ఏర్పాటు వుండాలని అభిప్రాయపడింది.

ఆ తరువాత కొత్త ఆర్థిక వనరుల ఏర్పాట్ల గురించి పునఃపరిశీలన జరపాలని చెప్పింది.

మున్సిపల్ సంస్థల ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పరచాలని సూచించడంలో, రాజ్యాంగంలోని 280 వ ఆర్టికల్ నిబంధనలను కమిటీ దృష్టితో పెట్టుకున్నది.

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పన్ని జంటదగు పన్నుల వసూళ్ళను పంపిణీచేసేందుకు ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటుకు పంపించింది ఈ ఆర్టికల్‌లో వుంది.

కన్సాలిడేటెడ్ ఫండ్‌నుంచి రాష్ట్రాలకు సహాయంగా యిచ్చే గ్రాంట్లకు సంబంధించిన సూత్రాలు యిందులో వున్నాయి.

రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పాటుచేసేముందు, నిటినస్థయి పాలన్యం, ఆరోగ్యం, తదితర ప్రజోపయోగకర కార్యక్రమాల నిర్వహణకు మునిసిపాలిటీలకు అవసరమైన ఆర్థిక అవసరాలను పరిశీలించేందుకు ప్రతి రాష్ట్ర గవర్నరు స్థానిక సంస్థల ఫైనాన్స్ కమిషన్‌ను నియమించాలని కమిటీ సిఫారసు చేసింది.

పన్నులకాకుండా ఇతరత్రా వనరుల ద్వారా స్థానిక సంస్థలు పొందే రిసోర్సెస్‌ను కూడా కలుపుకుని, మిగతా బ్యాలెన్సును రాష్ట్ర కన్సాలిడేటెడ్ ఫండ్స్ నుంచి స్థానిక సంస్థలకు సహాయంగా గ్రాంట్లు (గ్రాంట్-ఇన్-ఎయిడ్) తో పరిపుష్టాలని కమిటీ సూచించింది.

ఈ పథకం స్థానిక సంస్థలకు ఆర్థికపరమైన హామీగా వుండగలదని, రాష్ట్రప్రభుత్వ నిరంతర నిర్వహణలనుంచి మునిసిపాలిటీలకు రక్షణగా వుండగలదని కమిటీ భావించింది.

అంతేగాదు, తమకు కేటాయించిన పన్నులను స్థానిక సంస్థలు సక్రమంగా వినియోగించుకునేందుకు కూడా ఈ పథకం ప్రోత్సాహం యివ్వగలదని కమిటీ భావించింది.

### 16 కోట్ల మేరకు ఆదాయం పన్నులు

ఇండియా ఫైనాన్స్ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించేటప్పుడు ఎప్పటికప్పుడు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్స్ చేసే సిఫారసుల ప్రకారం అమలుజరుపవలసిన, ఆర్థిక సర్దుబాట్లు, అర్థవంతమైనవా చేర్చాలని అలా చేసినట్లయితే మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థలో స్థానిక సంస్థల ఆర్థిక వనరులు అవిభాజ్యంగా వుంటాయని ఆ కమిటీ పేర్కొన్నది.

పురపాలక సంఘాలకు ఆదాయాన్ని పెంచి ఆస్తి పన్నులేసిన, ఆస్తి పన్నుకు

(మిగతా 2 వ పేజీలో)

## వైద్యశాఖ డైరెక్టర్‌పై ఆరోపణలు

### హోంశాఖ కార్యదర్శి శ్రీరామరెడ్డిచే దర్యాప్తు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 1— వైద్యశాఖ డైరెక్టర్‌పైవగల ఆరోపణలపై దర్యాప్తు జరపవలసిందిగా హోంశాఖ కార్యదర్శిని కోరినట్లు వైద్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీఅన్సారీ నేడు శాసనసభలో ప్రకటించారు.

ఇద్దరు కార్యదర్శులు దర్యాప్తు బాధ్యతను స్వీకరించడానికి విరాకరించగా హోంశాఖ కార్యదర్శి అంగీకరించినట్లు మంత్రి చెప్పారు.

డాక్టర్ రమేష్‌పాయ్ పైనగల ఆరోపణలపై ఆర్థిక శాఖ కార్యదర్శితో దర్యాప్తు జరిపింది నివేదికను ఆగస్టు 31 వ తేదీనాటికి సమర్పించగలదనని ఆరోగ్యశాఖ మంత్రి ఇదివరకు హామీ ఇవ్వగా డాక్టర్ టి.ఎస్ మూర్తి ఆ హామీని గుర్తుకు తెచ్చారు. అందుపై మంత్రి శ్రీ అన్సారీ ప్రకటన చేశారు.

మంత్రి ఇచ్చిన వాగ్దానాన్ని దిలెట్టుకొనక పోయారని డాక్టర్ మూర్తి విమర్శించారు.

శ్రీ అన్సారీ సమాధానం చెబుతూ డాక్టర్ పాయ్ వ్యక్తిగతంగా స్నేహితుడు కావడంతో దర్యాప్తుకు అంగీకరించడాలనని ఆర్థికశాఖ కార్యదర్శి తిరస్కరించారని, అందుపై అడిషనల్ చీఫ్ సెక్రటరీని కోరగా ఆయనకూడా తిరస్కరించారని, చివరకు హోంశాఖ కార్యదర్శి శ్రీ ఇ. వి. రామరెడ్డి దర్యాప్తుకు అంగీకరించారని వివరించారు.

## పశ్చిమ గోదావరి నీరు మళ్ళింపు పథకం

### కేంద్రాన్ని ఋణం కోరినట్లు శాసనమండలిలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 1—

విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి అవసరమైన గోదావరి నీటిని మళ్ళించడానికి నిర్దేశించిన ప్రథమదశ పథకానికి అవసరమైన 13.40 కోట్ల రూపాయలను కేంద్రాన్ని ఋణంగా ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది.

ఈ ఋణం మంజూరుకు కేంద్రం అంగీకరించే అవకాశం వుందని నేడు శాసనమండలిలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పి. రాజగోపాల నాయుడు శ్రీ ఆ. బాల్కాబాయ్యలు వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, మళ్ళించిన నీరు పట్టణంలో త్రాగుడు నీటి అవసరాలను తీర్చేందుకు కాదని అన్నారు. కాని పరిశ్రమకి వత్తిడి తక్కువగా వున్నలో మేఘాద్రిగెడ్డ, ఇతర పథకాల ద్వారా మంచినీటి కొరతను తీర్చే అవకాశం వుందని అన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1— లండన్‌లో బంగ్లాదేశ్ హైకమిషనర్‌ను తెరవడానికు బ్రిటన్‌కు పాకిస్తాన్ సరఫరా తెలియజేసినట్లు పి. టి. ఐ. పేర్కొన్నది.

## రైలు పెట్టెలో దోపిడీ

### బీహార్‌లో సంఘటన

పాట్నా, సెప్టెంబర్ 1— తూర్పు రైల్వే లోని బమ్రా, దినాపూరి ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్న వారణాసి - హౌరా ఎక్స్‌ప్రెస్‌లో కొందరు దుండగులు మూడవ తరగతి పెట్టెలో ప్రవేశించి ప్రయాణికులను బెదరించి దోచుకున్నారు.

ఈ దర్యాప్తు తరువాత దుండగులు మరొక పెట్టెలో ప్రవేశించారని రైల్వే పోలీస్ సమాచారం వల్ల తెలుస్తున్నది.

పోలీసులు ఈవిషయంగా అయిదుగురిని అరెస్టుచేశారు.

## జనాభా ప్రాతిపదికపై గ్రాంట్లు ఇవ్వాలని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 1—

పట్టణాల అభివృద్ధికోసం, జాతీయ వ్యవసాయక పరపతి సంస్థ పద్ధతిలో డిస్ట్రక్టిక ప్రాతిపదికపై నిధి సంస్థను ("అర్బన్ ఫండ్") ఏర్పాటు చేయాలని కూడా శ్రీ నరసింహం కమిటీ సూచించింది.

అలాగే రాష్ట్ర స్థాయిలో ఈ పండ్ నిర్వహణకుగాను పట్టణాభివృద్ధి బ్యాంకిని నెలకొల్పాలని కూడా సూచించింది.

ఈ ఉన్నతాధికార సంఘం నివేదిక 332 పైజీ పేజీలు వుంది. నివేదికను శ్రీ నరసింహం నిన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి సమర్పించారు.

## లోకం తీరు

లైసెన్స్ : మామిడి చెట్టు క్రింద ఏ సెక్షనో, బి సెక్షనో నాకు తెలియదు! నా ఫస్టు పీరియడ్ వేపచెట్టు కింద."

## కృష్ణదేశాయ్ హత్యకేసు

### ఏడుగురు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్ష

బొంబాయి, సెప్టెంబర్ 1 — కృష్ణదేశాయ్ హత్యకేసులో దిలీప్ పోలీసు మరి ఆరుగురు ముద్దాయిలను దోషులుగా నిర్ణయించి యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ నేడిక్కడ అడిషనల్ సెషన్సు జడ్జి శ్రీ ఎస్ ఎస్. కాటినో తీర్పు చెప్పారు.

ఈ కేసులో మరొక ఎనిమిదిగురు నిందితులపై మోపిన నేరాలు రుజువు కాలేదని జడ్జి నిర్ణయించారు. వారిని విడుదల చేయాలని కూడా ఆయన ఆదేశించారు.

## కొత్త కాంగ్రెసులో రిపబ్లికన్ పార్టీ ఎం. పి. ప్రవేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1— పార్లమెంట్ సభ్యుడు శ్రీ వి. చంద్రశేఖరన్ రిపబ్లికన్ పార్టీనుంచి రాజీనామాచేసి, కొత్త కాంగ్రెసులో చేరనున్నట్లు నిన్న ప్రకటించారు.

శ్రీ శైలానీ పార్టీ అధ్యక్షుడిగా కమిటీకి అధ్యక్షుడిగా వున్నారు. ఈయన హోంశాఖ నుంచి లోకసభకు ఎన్నికైనారు.

## "ఖైదీగా రహమాన్ క్షేమంగా వున్నారు"

### పాక్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ప్రకటన

"పాక్ ముజిబుర్ రహమాన్ జైలులో వున్నారు. ఆయన సజీవంగా వున్నారు, నా మాట నమ్మండి" అని పాకిస్తాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ ఫ్రెంచి దినపత్రిక "ఫిగారో"కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

అయితే, ఏ జైలులో ఆయన నిర్బంధితుడిగా వున్నదీ తనకు తెలియదని అన్నారు.

యాహ్యాఖాన్ ఇలా అన్నారు.

"ఆయన (రహమాన్) ఎక్కడ వున్నదీ నాకు తెలియదు. నేనస్తులంతా ఏ జైళ్ళలో వున్నదీ ప్రెస్సు ప్రెసిడెంట్‌కు మాత్రం తెలుసా? ఆ విషయం తెలియడం అంటే మీ దేశంలో ఎక్కువమంది క్రిమినల్సు లేనట్లుగా రహమాన్ క్షేమంగా వున్నారని మీకు చెప్పాను కదా. నా మాట నమ్మండి".

తూర్పు బెంగాల్ నాయకుడైన రహమాన్ ఒక "చెస్ట్ పేషెంట్" అని యాహ్యాఖాన్ అన్నారు.

ఐక్య పాకిస్తాన్ వ్యతిరేకుల లందరికీ దమ్ముగా క్రికెట్ వున్నదని తూర్పు బెంగాల్ ఘటనలు వెల్లడించాయని యాహ్యాఖాన్ అన్నారు.

తూర్పు బెంగాల్ సమస్యలు పరిష్కారంగా ప్రాంతీయ, జైనాల పాత్రను ఆయన మెచ్చుకొన్నారు కాగా, ఇతర అనేక దేశాల పాత్రపట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

"యుద్ధం రెచ్చగొట్టబడిందా మా భూభాగంలో ఏ మాత్రమైనా ఆక్రమించాలని భారతీయులు భావిస్తే, వారు పొరపాటైన అప్పిరాయికి ఒడిగట్టినవారవుతారని ప్రపంచాన్ని హెచ్చరించదలచాను. ఈ ప్రయత్నానికి అర్థం యుద్ధం. అది పూర్తి యుద్ధం కాగలదు. దేనికు దారితీసే వ్యతిరేకిని. అయితే మా దేశ రక్షణకు, యుద్ధానికి దిగవలసివస్తే అందుకు సిద్ధంగా వున్నామని అన్నారు.

### రెండు నెలలలో రహమాన్ విచారణ పూర్తి

ఆగస్టు 11 న ప్రారంభమైన ముజిబుర్ రహమాన్ విచారణ మరి రెండు నెలలలో పూర్తికాగలదని దక్కరాజ్య సమితిలోని పాకిస్తాన్ రాయబారి ఆగాషాహి న్యూయార్క్‌లో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

రహమాన్ తరఫున న్యాయవాదిగా వ్యవహరిస్తున్నారు. అంతకుముందు ఆగాషాహి సమితి ప్రధాన కార్యదర్శి యు థాంట్‌ను కలుసుకుని "దేశంలో విశ్వాసవాతావరణం నెలకొల్పుటకు పాకిస్తాన్ ప్రభుత్వం తలపెట్టిన కొత్త చర్యలు"పై గురించి వివరించారని తెలిపింది.

ఈ "కొత్త చర్యలు" రెండు మూడు వారాలలో చేపడతాయని షాహి అన్నారు.

పాకిస్తాన్ ఇండియా మధ్య పరిస్థితి తీవ్రమైనదిగా వున్నదని "యుద్ధోన్మాదం" పుట్టిందని ఆయన అన్నారు.

తూర్పు బెంగాల్ సమస్య పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారమని, అందువల్ల జనరల్ అసెంబ్లీలో ఆ సమస్యను లేవనెత్తటానికి వీలు వుండదని ఆయన అన్నారు.

## కల్పకంనుంచి ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తి

### ప్రాజెక్టు రెండవ యూనిట్‌లో మూడింట ఒకవంతు వాడకానికి కేంద్రం ఆమోదం

రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీ కొరతపై అసెంబ్లీలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 1—

తమిళనాడులోని కల్పకం వద్ద రెండవ యూనిట్‌నుంచి ఉత్పత్తి అయే 200 మెగావాట్ల విద్యుచ్ఛక్తిలో మూడింట ఒకవంతును ఆంధ్రప్రదేశ్ తన అవసరాలకు వాడుకోవడానికి కేంద్రం అనుమతించింది.

ఈ విషయం నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీ ఈశ్వరరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు వెల్లడించారు.

100 మెగావాట్ల శక్తిగల మొదటి రెండు యూనిట్లు ఉత్పత్తిచేసే విద్యుచ్ఛక్తితో ఎటి వాటా ఆంధ్రప్రదేశ్‌కు రావని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత గురించి ప్రస్తావించి మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు 1970-71 నేపటినుంచి ఈ కొరత ఏర్పడిందని చెప్పారు.

ఈ మధ్యలో 62.5 మెగావాట్ల శక్తిగల రామగుండం థర్మల్ ప్రాజెక్టుకు సంబంధించిన ఒక యూనిట్ పని చేయడమన్నదని, తరువాతి సంవత్సరాలలో కొత్తగూడెం ప్రాజెక్టుపద్ద 110 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్లు ఉత్పత్తి ప్రారంభించగలవని ఆయన చెప్పారు.

అప్పటికిగాని విద్యుచ్ఛక్తి కొరత పూర్తిగా తొలగదని మంత్రి అన్నారు.

75 మెగావాట్ల విద్యుచ్ఛక్తి మైసూరు నుంచి కొనుగోలు చేసేందుకు ఒక ఒప్పందం జరిగినదని, అప్పుడే అక్కడి నుంచి విద్యుచ్ఛక్తి లభించుతున్నదని అన్నారు.

తమిళనాడు గ్రిడ్ నుంచి విద్యుచ్ఛక్తి సరఫరాకుకూడా ఏర్పాటు జరిగాయని మంత్రి తెలిపారు.

పోతే, జలిమెంతో ఎగువ పీలేరు సబ్-స్టేషన్‌ను తలిపేందుకు 220 కిలోవాట్ల విద్యుత్ సరఫరా లైన్ ఏర్పాటుకు ప్రణాళికా వంపం ఆమోదించిందని చెప్పారు.

ఇందుకోసం ఒరిస్సా విద్యుచ్ఛక్తి బోర్డు త్వరలోనే పనులు ప్రారంభించనున్నదని చెప్పారు.

ఈ ఏర్పాటు ద్వారా ఆంధ్రప్రదేశ్-ఒరిస్సాల మధ్య విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యం కాగలదని మంత్రి అన్నారు.

## ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ వాధవమీనన్ మృతి

తిరువూర్, సెప్టెంబర్ 1— ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. మాధవమీనన్ నేటి ఉదయం, ఇక్కడికి సమీపాన వున్న కొరాట్టి గ్రామంలో మృతిచెందారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు.

శ్రీ మాధవమీనన్ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో 1960 ప్రాంతంలో ఎన్నికైన మంత్రివర్గాలలో హోం, న్యాయశాఖల మంత్రిగా పని చేశారు. ఆయన ఎమర్జెన్సీ సమయంలో దేశ భద్రతా మీసాచట్టం కింద అరెస్టయి మేనేజింగ్ ఎడిటర్ శ్రీ మేనన్‌ట భార్య శ్రీమతి ఎ. వి. టట్టియమ్మాళ్‌అమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులతో వున్నారు. శ్రీమతి కుట్టియమ్మాళ్‌అమ్మ పాత తరానికి చెందిన కాంగ్రెస్ అగ్ర నాయకులలో ఒకరు. శ్రీ మాధవమీనన్ మృతికి రాష్ట్ర ఆయన ప్రగాఢమైన కాలికతకు తీసుకు వెడతారు.

## పారిశ్రామిక సంబంధాల బిల్లుకు కార్మికుల వ్యతిరేకత

### స్పీకర్‌కు పిటిషన్ సమర్పణ

హైదరాబాద్, సెప్టెంబర్ 1 — ఇప్పుడు శాసనసభ పరిశీలనలో వున్న పారిశ్రామిక సంబంధాల బిల్లును వ్యతిరేకిస్తూ 40 వేల మంది కార్మికులు సంతకాలుచేసినఒక పిటిషన్‌ను శాసనసభ్యుడు (కమ్యూ) శ్రీ పూల సుబ్బయ్య నేడు అసెంబ్లీ స్పీకర్‌కు సమర్పించారు.

కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ ఎస్. కె. జాంకృష్ణన్ ఆగస్టు 60వ తేదీన మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరిశీలనలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టే నిమిత్తం 250 మంది వైద్య నిపుణులను రిక్రూట్ చేయదలచినట్టు తెలియజేశారు.

## రాయలసీమ అభివృద్ధికి ఋణ సంస్థల సహకారం

### ప్రభుత్వం సాధ్యమైనంత కృషి చేస్తుందని శాసనమండలిలో ఉపముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 1—

రాయలసీమ అభివృద్ధికి తగు నియమాలు సమకూర్చుకొనే నిమిత్తం ఋణాలు ఇచ్చే సంస్థలనుంచి సహకారం పొందడానికి ప్రభుత్వం సాధ్యమైనంత ప్రయత్నం చేస్తుందని ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు శాసనమండలిలో హామీ నిచ్చారు.

రాయలసీమ అభివృద్ధి బోర్డు నిర్మాణం జరిగినప్పటినుంచి ఇంతవరకు దాని కార్యకలాపాలపై చిన్న, పెద్ద శాసనమండలిలో చర్చ జరిగింది.

ప్రభుత్వంలో ఎవరుపున్నా, ఎవరులేకపోయినా రాయలసీమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరుగుతాయని ఉపముఖ్యమంత్రి హామీనిచ్చారు.

అంతకు ముందు శ్రీ సూర్యనారాయణరెడ్డి తమ ప్రసంగంలో రాయలసీమ అభివృద్ధి బోర్డును రద్దుచేయాలని అన్నారు.

దీనికు ఉపముఖ్యమంత్రి సమాధానమిస్తూ, రాయలసీమ అభివృద్ధి బోర్డు తమ కార్యకలాపాలను చాలా సంతృప్తికరంగా నిర్వహిస్తున్నదని సమర్థించారు.

"బోర్డును రద్దుచేసినంతమాత్రాన అభివృద్ధి జరుగుతుందని కొనడం పొరపాటు. పైగా అభివృద్ధిలో కొన్ని అడుగులు వెనక్కి వెళ్ళడం వున్నవి. ఈ బోర్డు మరి కొన్ని సంవత్సరాలు పనిచేసిన తరువాత రాష్ట్రాంగ్రం ఇచ్చినా ఇబ్బందులు ఏమైనా వుంటే ఆలోచించడం జరుగుతుంది" అని శ్రీ నరసింగరావు చెప్పారు.

"అదనపు నిధులకోసం ప్రపంచబ్యాంకు సహాయానికి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా సంప్రతించే వీలు లేదు. కేంద్ర ప్రభుత్వం ద్వారా సంప్రతిస్తేనే వీలు వుంటుంది. అది కూడా ప్రణాళికలలో చేర్చబడిన పథకాలకు నిధులు లభించే పరిస్థితిలోనే కేంద్రంద్వారా ఎదుర్కొనడానికి అవకాశం వుంటుంది" అని ఆయన వివరించారు.

ప్రొద్దుటూరులో జరిగిన అభివృద్ధిబోర్డు సదస్సు చేసిన సూచనలను అనుసరించి దూరాలోచించిన ఒక బృహత్పథకం బోర్డు కార్యవర్గం ఎదిరించలేదు వున్నదని ఆయన అన్నారు.

మూడవ ప్రణాళిక కాలం మొత్తం బడ్జెట్‌లో రాయలసీమ కోసం 1968-69 సంవత్సరానికి 16.5 శాతం, 1969-70 సంవత్సరంలో 15.8 శాతం అప్పు పెట్టడం జరిగింది, అదే విధంగా 1970-71 లో 18.8 శాతం ఈ సంవత్సరం (1971-72)లో 22.25 కోటు కేటాయించడం జరిగిందని చెప్పారు.

ప్రణాళికలో రాయలసీమకు కేటాయించిన నిధులను పూర్తిగా అప్పు పెట్టలేదని, అనడం సరికాదని ఆయన అన్నారు. కేటాయింపులను అప్పులకు సైతం వ్యత్యాసంలేదని ఒక సంవత్సరం అప్పు పెట్టని చిన్న మొత్తాలు మరుసటి సంవత్సరంలో అప్పుచేసుకుంటూ వస్తుంది అయిన చెప్పారు.

బోర్డు చేసిన సిఫార్సులలో ప్రభుత్వం అనుసరించాలని అమోదించినవి, 17 పథకాలను తిరస్కరించడం జరిగింది. 33 పథకాలు ప్రస్తుతం పరిశీలనలో వున్నాయని ఉపముఖ్యమంత్రి వివరించారు

అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా అమలుజరిపేందుకు ప్రతి జిల్లా తరిని పరిశీలించి కార్యక్రమాన్ని రూపొందించుకున్నట్టు ఆయన తెలిపారు.

### చర్చ వివరాలు

అంతకు ముందు అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ విప్పర్ల వెంకట సుబ్బయ్య దర్పులో పాల్గొంటూ, రాయలసీమకు అభివృద్ధి కార్యక్రమాలను మ్యూచేషించేందుకు కాబినెట్ హోదాలో ఒక మంత్రిని నియమించాలని సూచించారు.

వచ్చే పది సంవత్సరాలకాలంలో రాయలసీమలో ఇనిమిడిపైన అభివృద్ధి కనబరచకపోతే, తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

బోర్డు ఏర్పడిన తరువాత అభివృద్ధికి మౌలిక కృషి ప్రారంభమైందని ఆయన అన్నారు. జీవితీమా పథకంలో వాటి నుంచి ఋణం చేకరించి, దాదాపు వందల కోట్లు రూపాయలతో బృహత్ పథకం చేపట్టాలని ఆయన సూచించారు.

రాయలసీమలో పరిశ్రమల స్థాపనకు తీవ్రమైన కృషి కొనసాగించాలని శ్రీ సూర్యనారాయణరెడ్డి (జనసంఘ్) కోరారు.

### కొస్తాలో మెరుగుపడిన ప్రాంతాలకు అభివృద్ధి బోర్డు

ఇంధన మంత్రి శ్రీ కె. రోశయ్య ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యానంతరం రాయలసీమలో చర్చ అంగళమైనదనీ, కొత్త రైలు మార్గం వేశారా అని ప్రశ్నించారు. వ్యవసాయాభివృద్ధికి గొట్టాల ద్వారా నీరు సరఫరా చేయాలని సూచించారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం రాయలసీమ అభివృద్ధి బోర్డులకు కొస్తా జిల్లాలలో మెరుగుపడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ఒక కమిటీని చేయాలని అనుకోరారు.

రాయలసీమలో యాగస్వాలంబిని పెంచి తీయడానికి కృషి జరగాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నాగభూషణం పేర్కొన్నారు.

రాయలసీమ అభివృద్ధికి మిగులుబడులు వినియోగించాలని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ వి. రామగోపాలనాయుడు సూచించారు. నిధులు లేవనే ఎప్పుడో ఉద్దేశాలు చేసిన లాభం లేదని ఆయన అన్నారు.

రాయలసీమ సంస్థలకోసం పెంపకానికి కొత్తదారులు అన్వేషించాలని అన్నారు.

రాయలసీమ ప్రజలలో ఉత్సాహం తొలగిందనీ, కృషి జరగాలనీ అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ శ్రీశైలం ప్రాజెక్టు రెండు మూడు సంవత్సరాలలో పూర్తిచేయాలని సూచించారు.






1971 సెప్టెంబర్ 2 గురువారం
శ్రీ విరోధికృతు నామ సంవత్సర భాద్రపద శుద్ధ ద్వాదశి
ద్వాదశి: సా॥ 6–21 ఉత్తరాషాఢ సా॥ 6–28
వర్జ్యం: రా॥ 10–11 నుంచి 11–40 వరకు

1971 సెప్టెంబర్ 3 శుక్రవారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర భాద్రపద శుద్ధ త్రయోదశి
త్రయోదశి: సా॥ 3–54 శ్రవణం: సా॥ 4–47
వర్జ్యం: రా॥ 8–25 నుంచి 9–52 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

# నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి అవుతుంది? ఈ ప్రశ్నకు ఇదమిత్థమైన సమాధానం చెప్పగల స్థితిలో ఎవరూ లేక పోవడం విచారకరం.

1955 డిసెంబరులో ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది. పదహారేళ్ల తరవాత కూడా అది ఎప్పటికి పూర్తికాగలదన్న ప్రశ్న ప్రశ్నగానే మిగులుతున్నది.

ఈప్రాజెక్టు ప్రథమదశలో 20 లక్షల 50 వేల ఎకరాలను సాగుక్రిందికి తీసుకురావడానికి ఉద్దేశించినట్టిది ఇప్పటికి ప్రాజెక్టు కుడి కాల్వద్వారా ఏడు లక్షల పదిహేను వేల ఎకరాలకు, ఎడమ కాల్వద్వారా రెండు లక్షల 51 వేల ఎకరాలకు మాత్రమే నీటిని సరఫరా చేయడానికి వీలుకలిగించే మేరకు ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. అంటే అసలు లక్ష్యం సగంమేరకుకూడా ఇంతవరకు నెరవేరలేదన్న మాట

ఇప్పటికి ప్రాజెక్టు పనులకు ఖర్చు అయినది 168 కోట్ల 28 లక్షల రూపాయలు. కాగా, ప్రాజెక్టు ప్రథమ దశకు కాగల మొత్తం ఖర్చు 236 కోట్ల 53 లక్షలుగా అంచనా వేసినట్టు ఇరిగేషన్ మంత్రి శ్రీ శేలం సిద్దారెడ్డి నిన్న లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రకటించారు అంటే ఇంకా 68 కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేయవలసి వుంది.

చతుర్థ ప్రణాళికలో ప్రాజెక్టుకు కేటాయించిన ధనం 44 కోట్ల 50 లక్షలు. అయిదవ ప్రణాళికలో కేటాయించినది 45 కోట్ల 92 లక్షలు. అయితే, చతుర్థ ప్రణాళికలోనే అదనంగా మరొక ఇరవై కోట్ల రూపాయలు ఖర్చుచేస్తేగాని 1976 నాటికి ఇరవైన్నర లక్షల ఎకరాలకు సేద్యపు నీరు అందించగల విధంగా ప్రాజెక్టు ప్రథమదశ పూర్తి కాబోదని శ్రీ సిద్దారెడ్డి అంటున్నారు దీన్నిబట్టి ప్రాజెక్టు పూర్తి అయ్యేనాటికి మొత్తం ఖర్చు 256 కోట్ల వరకు దేకనున్నదని అర్థం చేసుకోవలసి వస్తున్నది.

ప్రాజెకు వ్యయం ఈ విధంగా అంతు లేకుండా పెరిగిపోవడానికి దాని నిర్మాణంలో జరుగుతున్న జాప్యమే ప్రధాన కారణం. కేంద్ర ప్రభుత్వం సకాలంలో నిధులను మంజూరు చేయకపోవడం వల్ల ప్రాజెక్టు పనికి ఎప్పటికప్పుడు అంతరాయం జరుగుతున్నది. ఎప్పటికప్పుడు అది అనిశ్చిత స్థితిలో పడుతున్నది. దీనివల్ల ఎప్పటికప్పుడు ఖర్చు అంచనాలు తారుమారు కావడం, విపరీతంగా వ్యయం పెరిగిపోవడం జరుగుతున్నది.

ఖర్చు పెరిగిపోవడం ఒక నష్టం కాగా, పెట్టిన పెట్టుబడిపై ఆదాయరూపంలో ఫలితాలు రాకపోవడం మరొక నష్టం. అంతే కాక, దేశాన్ని త్వరగా స్వయంసమృద్ధం చేయడానికి జరగవలసిన లక్షలకొలది టన్నుల ఆహార ధాన్యోత్పత్తి ఆలస్యమైపోతున్నది.

నిధుల లోపమేకాక ఆలస్యానికి మరి కొన్ని కారణాలను కూడా మంత్రి పేర్కొన్నారు అవి అప్పటికప్పుడు అనుకోకుండా తటస్థించినవి కనుక, వాటి విషయంలో చేయగలిగిందేమీ లేదు కాని, నిధులను సకాలంలో సమకూర్చకపోవడం మాత్రం ఎంతైనా శోచనీయం.

ప్రాజెకు పూర్తి అయితే దానివల్ల ప్రయోజనం పొందేది ఆంధ్రప్రదేశ్ మాత్రమేకాదు. అదనపు ధాన్యాల రూపంలో మొత్తం దేశానికే ప్రయోజనం కలగనున్నది. అయినప్పుడు ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగా ముగించడానికి తోడ్పడకపోవడంలో అర్థంలేదు.

శ్రీ జవహర్లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాన చేసిన తర్వాత ఒకసారి ఒకరైతు "ఇది మీరుపెట్టిన దీపమే" అన్నాడట నెహ్రూ దీపమైతే పెట్టారుగాని, దాని సంపూర్ణకాంతినలు దెసల ప్రసరించడానికి కావలసిన తైలమే కొరవడుతున్నది.

# "మానవ చరిత్రలోనే ఘోరమైన దుర్ఘటన"

## బంగ్లాదేశ్ పరిణామాలపై ఎమెన్ దౌత్య అధికారి, శాంతి సంస్థ ప్రతినిధుల వ్యాఖ్య

కలకత్తా, సెప్టెంబర్ 1— బంగ్లాదేశ్‌లో జరుగుతున్న సంఘటనలు ఇటీవల కాలంలో మానవ చరిత్రలో జరిగిన ఘోరాతి ఘోరమైన సంఘటన లని ఎమెన్ రిపబ్లిక్ చార్జి-డి-అఫైర్స్ ఎ. కె. ఓత్‌మన్ వ్యాఖ్యానించారు.

అయన ఇంతకుముందు వచ్చిన బెంగాల్‌లోని పెక్కు శరణార్థుల శిబిరాలను పరిశీలించారు.

తూర్పు బెంగాల్ నుంచి శరణార్థుల ప్రవాహం ఇండియాపై వివరీతమైనభారాన్ని పడవేసిందని ఈ క్లిష్టమైన పెద్ద సమస్యను పరిష్కరించడంలో మార్గాంతరాలను కనుగొనడంలో ఐక్యరాజ్యసమితి బాధ్యత వంచుకొనాలని సూచించారు.

పాకిస్తాన్ ప్రభుత్వానికి, తూర్పుబెంగాల్ నుంచి నేషనల్ అసెంబ్లీకి ఎన్నికైన ప్రతి విధుల మధ్య చర్చల ద్వారా సమస్యకు రాజకీయ పరిష్కారం కుదరాలని ఆయన అభిప్రాయపడ్డారు.

"ఈ సమస్యకు సైనిక దర్యల ద్వారా పరిష్కారం మంచిదికాదు, పాకిస్తాన్ ప్రయోజనాల దృష్ట్యా రాజకీయ పరిష్కారమే మంచిది" అని ఓత్‌మన్ పేర్కొన్నారు.

సంప్రతింపులద్వారా పరిష్కారానికి బంగ్లాదేశ్ నాయకులు అంగీకరించగలరన్న ఆశాభావాన్ని ఓత్‌మన్ వ్యక్తం చేశారు.

"అయితే పరిష్కారం ఎలా వుండాలో నిర్ణయించుకునే బాధ్యత వారిపైనేవుంది" అని ఎమెన్ దౌత్య అధికారి అన్నారు

ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ విముక్తి ఉద్యమంపై పెక్కు ఆరబ్ దేశాల వైఖరి పానుభూతికరంగా వున్నదని పేర్కొన్నారు.

శరణార్థుల పరిస్థితి నమ్మశక్యంకాని విధంగా వున్నదని ఓత్‌మన్ వ్యాఖ్యానించారు.

పూర్తి పరిస్థితిపై సమగ్రమైన నివేదిక మన ప్రభుత్వానికి సమర్పించగలనని ఎమెన్ దౌత్య ప్రతినిధి చెప్పారు.

### పాక్ ప్రభుత్వంపై ప్రపంచ శాంతి సంస్థ విమర్శ

పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం "మానవ చరిత్రలోని ఎన్నడూ కనీవినీ ఎరుగని పాశవిక దారుణ హింసాకాండను బంగ్లాదేశ్‌లో సాగించింది" అని ప్రపంచ శాంతిసంస్థకు చెందిన నల్గురు ప్రతినిధులు ఆరోపించారు.

ఆ ప్రతినిధివర్గంలో డాక్టర్ హెర్‌బర్ట్ ఆప్టెకర్ (అమెరికా), వారో ఇవాల్డిమస్సా (ఇటలీ), ఆంటొయిల్, టొవారి, (ఇటలీ) మహమూద్ ఇబో (లెబనాన్) వున్నారు.

ఈ ప్రతినిధులు త్రిపుర, అస్సాంలోని శిబిరాలను పరిశీలించిన అనంతరం తమ అభిప్రాయాలను విలేకరులకు తెలియజేశారు

బంగ్లాదేశ్ సంక్షోభం మొత్తం ఆసియాలోనే కాంతి, ప్రకాశాన్యాయాలకు ప్రమాదం తెచ్చిపెట్టనదని వారు అన్నారు.

పెద్దపెట్టున శరణార్థులు వలసరావడం వల్ల ఏర్పడిన సమస్యలను పరిష్కరించడానికి అంతర్జాతీయ స్థాయిలో కృషిచేయాలనికూడా ఆ ప్రతినిధివర్గం అభిప్రాయపడింది.

# తూర్పు బెంగాల్ సివిల్ గవర్నర్‌గా మాలిక్ నియామకం

### యాహ్యాఖాన్ ఉత్తరువు

రావల్పిండి, సెప్టెంబరు 1— తూర్పు బెంగాలిలో తిరిగి పౌర పరిపాలనను తాను నెలకొల్పగలనని హామీయిచ్చిన డాక్టర్ అబ్దుల్ మొతాలిబ్ మాలిక్‌ను ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ తూర్పు పాకిస్తాన్ సివిల్ గవర్నర్‌గా నియమించారు.

లెఫ్టినెంట్ జనరల్ అమీర్ అబ్దుల్లా ఖాన్‌ను మార్షల్‌లా పాలకునిగా కూడా యాహ్యాఖాన్ నియమించారు

శుక్రవారంనాడు వీరు ఉభయులు పదవీ స్వీకారం చేస్తారు.

సాధ్యమైనంత త్వరలోనే డాక్టర్ మాలిక్ తన మంత్రివర్గం జాబితాను ప్రెసిడెంట్‌కు సమర్పించనున్నారు.

పౌరపరిపాలన బాధ్యత అంతా పూర్తిగా గవర్నర్, ఆయన మంత్రులే నిర్వహించనున్నారు.

# 30 లక్షలమంది శరణార్థులకు వసతి ఏర్పాట్లు

పారిస్, సెప్టెంబర్ 1— సెప్టెంబర్‌లోగా ఇండియాలోని 30 లక్షలమంది బంగ్లా శరణార్థులకు నీలనీడ లభించగలదని. వసతి సౌకర్యాలు ఏర్పడగలవని ఐక్యరాజ్యసమితి బాలల అత్యవసర నిధి సంస్థ ప్రతినిధి నిన్న చెప్పారు.

శరణార్థులలో పెక్కుమందికి వర్షాకాలంలో కనీస ప్రాథమిక వసతిసౌకర్యాలు కూడా లేవని ఆ ప్రతినిధి అన్నారు.

# కలలపై పరిశోధన

విశాఖపట్టణం, సెప్టెంబర్ 1— ఆంధ్ర యూనివర్శిటీలో గల డ్రీమ్ లాబొరేటరి (కలలపై పరిశోధనకు లాబొరేటరి) వందమంది నుంచి కలలను సేకరిస్తున్నది.

కలలు రావడానికి గల కారణాలను తెలుసుకొనడానికి ఒక్కొక్కరి నుంచి వంద కలలను ఈ పరిశోధనాగారం వారు స్వీకరిస్తున్నారు.

ఆంధ్ర యూనివర్శిటీ మనస్తత్వశాస్త్రం విభాగం ఏర్పాటుచేసిన ఈ పరిశోధనాగారం దేశంలోకల్లా మొట్ట మొదటిది.

పరిశోధనా కార్యక్రమాన్ని మూడు అంశాలపై రూపొందించారు.

కలలు తరచుగా ఎందుకు వస్తాయి? కల ఎంత స్వాభావికమైనది, ఎంత అస్వాభావికమైనది. (3) కలలు తెప్పించవచ్చునా?

కలలను సేకరించే పద్ధతిని మనస్తత్వశాస్త్రం ప్రధాన అధిపతి డాక్టర్ కృష్ణారావు వివరించి చెప్పారు.

నిద్రపోతున్న వ్యక్తి కండ్లకు ఎలక్ట్రోడులను తగిలించి తద్వారా కొన్ని గ్రాఫులను తీస్తారు. ఆ గ్రాఫులను పరిశీలిస్తారు.

అత్యంత అధునాతనమైన పరికరాలతో ఏర్పడిన ఈ పరిశోధనాగారంతో కలల గురించి ప్రత్యేక కోర్సును ప్రారంభించడం జరుగుతుందని డాక్టర్ రావు చెప్పారు.

# ప్రొఫెసర్ బి. సేన్ కాలధర్మం

### ప్రఖ్యాత వృక్షశాస్త్రవేత్త

అల్మోరా, సెప్టెంబర్ 1— ప్రసిద్ధ వృక్షశాస్త్రవేత్త ప్రొఫెసర్ బోషీసేన్ నిన్న రాయ్‌భేట్‌లోని మిలిటరీ ఆసుపత్రిలో మరణించారు. ఈయన వయస్సు 80 సంవత్సరాలు.

ఈయన భారత వ్యవసాయానికి అనన్యసేవ చేసినందుకు "పద్మభూషణ్"బిరుదును, వాటుమల్ అవార్డులను పొందారు.

ప్రొఫెసర్ సేన్ ప్రఖ్యాత వృక్షశాస్త్రజ్ఞుడు సర్ జగదీశ్ చంద్రబోస్‌కు సహోద్యోగిగా వివేకానంద లేబొరేటరీలో పన్నెండు సంవత్సరాలు పనిచేశారు. ఈ లేబొరేటరీ 1924 లో సంస్థాపితమైంది. ఇండియాలో వ్యవసాయ పరిశోధన యుగారంభానికి ప్రోదిచేసిన సంస్థలలో ఇది ఒకటి.

అల్మోరా లేబొరేటరీ మొక్కజొన్న, ఉల్లి, జొన్న, నట్ట పంటలకు సంకరజాతి విత్తనాలను కనుగొని, ఓదవమానమైన పంట్లా చేసి ప్రఖ్యాతులు గడించింది.

# పాత కాంగ్రెస్ నాయకురాలిపై కొత్త కాంగ్రెస్‌వారి దాడి

### సెంట్రల్ కలకత్తాలో

కలకత్తా, సెప్టెంబరు 1— మిద్నాపూర్ జిల్లా పాత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కుమారి అభయమైతీ పైన కొత్త కాంగ్రెస్ కార్యకర్తలు దాడిచేసినట్టు ఆరోపించడం జరిగింది.

కొత్త కాంగ్రెసువారు జిల్లా కార్యాలయాన్ని బలవంతంగా ఆక్రమించుకున్నందుకు నిరసనగా కుమారి మైతీ నిరాహార దీక్షలో వున్నారు.

మైతీ సెంట్రల్ కలకత్తాలో కొందరు కొత్తకాంగ్రెసు కార్యకర్తలు దుర్భాషలాడి, వీధులలోకి నెట్టారని పాతకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ కృష్ణ దత్తా ఒక ప్రకటనలో ఆరోపించారు.

# మైసూరుకు ఐక్య సోషలిస్టు పార్టీ కమిటీ ఏర్పాటు

బెంగుళూరు, సెప్టెంబర్ 1— మొన్న ఇక్కడ జరిగిన ప్రజాసోషలిస్టు, సంయుక్త సోషలిస్టు పార్టీల సంయుక్త సమావేశంలో సోషలిస్టు పార్టీ మైసూరు శాఖ ఏర్పాటైనది. శ్రీ కె. జి. పరమేశ్వరప్ప అధ్యక్షుడుగా 38 మంది సభ్యులతో కూడిన అడ్‌హాక్ కమిటీని నియమించడానికి ఈ సమావేశం నిర్ణయించింది.

# "ప్రధాని సూచనలను ఆమోదించితీరాలి"

## ముఖ్యమంత్రికి ప్రజాసమితి సభ్యుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 1— నేడు రాష్ట్ర శాసనసభలో తెలంగాణా ప్రజాసమితి ఉప నాయకుడు శ్రీ అచ్యుతరెడ్డి "తెలంగాణా సమస్య గురించి ప్రధాని ఇందిర ప్రతిపాదనల అమలుకు సదవకాశం" ఇవ్వడానికి సంసిద్ధత తెలుపగా, కొత్త కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కటారి మునిస్వామి మాట్లాడుతూ, ఇబ్బందికరంగా తయారైన సమస్య పరిష్కారానికి ప్రత్యేక రాష్ట్రంగా ఆంధ్ర విడిపోవడమే మంచిదని అన్నారు.

ఒక సమస్య పరిష్కారం కోసం రూపొందిన ఏ సూత్రమైనా ఆచరణమైనదీ లేనిదీ అది అమలుజరిగే తీరునుబట్టి వుంటుందని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

ప్రధాని ప్రతిపాదనలను ముఖ్యమంత్రి అంగీకరించాలని శ్రీ రెడ్డి సూచించారు. ఆంధ్ర ప్రాంతం ముఖ్యమంత్రిగా మాత్రమే వ్యవహరించవలదని విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ ముఖ్యమంత్రిగా ఆయన వ్యవహరించాలని సూచించారు. ఆయన చేతలలో తెలంగాణా భద్రత కూడా వున్నదన్న సంగతి మరవరానిదని అన్నారు.

లెజిస్లేటర్ పదులపై తర్వాత ప్రారంభిస్తూ శ్రీ అచ్యుతరెడ్డి ఏవిధంగా అన్నారు.

ఈనాడు వ్యక్తుల ప్రాధాన్యం గురించి కాదు చూడవలసింది. వ్యక్తిగత దృష్టినుంచి పరిష్కారం చూడరాదు అని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

### చరిత్రాత్మక పోరాటం

చరిత్రాత్మకమైన తెలంగాణా ఉద్యమం ఏ ఒక్కరో ప్రారంభించినది కాదని ఆయన అన్నారు.

అది చాలాకాలంపాటు దోపిడీకి గురైన ప్రజల ప్రాణప్రకాశపు వెల్లువ అని అన్నారు.

ఈనాడు నాలోతున్న పరిష్కారం చాలా ముఖ్యమైనది. దానివల్ల ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య పూర్తి సమైక్యత ఏర్పడే అవకాశంవుంది అని శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు.

అలాగే అది విఫలమైతే ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు దారితీసే అవకాశంకూడా వుందని అన్నారు. అందుకే జాగ్రత్తగా నిజాయితీతో వ్యవహరించాలని ఆయన హెచ్చరించారు.

### "ప్రధాని అవగాహన చేసుకున్నారు"

నేడు తెలంగాణా పరిస్థితి తీవ్రతను ప్రధాని అవగాహన చేసుకున్నారని శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు. సమస్యకు పరిష్కారం చూడాలని ఆమె ఆతురతతో వున్నదన్నారు.

అయితే, విచిత్ర మేమంటే అసలు సమస్యేలేదు అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అనడమనని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

తెలంగాణా ప్రజలను వంతు వారీ పరచేందుకు కాను అన్ని తర్యలు తీసుకొన్నట్టు ముఖ్యమంత్రి చెబుతున్నారని, కాని నేను ముఖ్యమంత్రి అభిప్రాయం ప్రధాని అభిప్రాయం ఎలా పొసగగలవో ఆశ్చర్యంగా వున్నాని ఆయన అన్నారు.

పరిస్థితులు ఎలావుండనున్నప్పటికీ తెలంగాణా ప్రజలు తమను రెండవశ్రేణి పౌరులుగా చూసినంతవరకు తృప్తిపడజాలరని శ్రీ రెడ్డి ప్రకటించారు.

తమను సమాన ప్రతిపత్తితో చూస్తేనే ఆంధ్రప్రదేశ్‌లో వుండడం సాధ్యమని ఆయన అన్నారు.

అధికార కాంగ్రెసు సభ్యులు అత్యంతరాలతో ఎవిధంగాను రెచ్చిపోకుండా ఎంతో హుందాగా శ్రీ అచ్యుతరెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి తెలంగాణా సమస్య గురించి సూచించే పరిష్కారాన్ని తమ పార్టీ ఆమోదించగలదని, శ్రీమతి ఇందిర సూచనను ఆమోదించడం ముఖ్యమంత్రి వంతు అని అన్నారు.

ముఖ్యమంత్రి "ఎందుకు పనికిరాని వారివి" చేరడిని సమస్యను క్లిష్టం చేస్తున్నారని ఆరోపించారు.

ముఖ్యమైన పదవులలో తెలంగాణావారిని నియమించే పేరుతో ప్రజలలో ప్రత్యక్ష సంబంధాలు లేవి, స్వయం శక్తిలేక ఇతరులపై ఆధారపడే వారిని నియమిస్తున్నారని శ్రీ అచ్యుతరెడ్డి విమర్శించారు.

ప్రభుత్వం చేస్తున్న అటువంటి నియామకాలకు ఉదాహరణగా ఆర్.టి.సి. చైర్మన్ పదవిని పేర్కొన్నారు.

అడుగులకు మడుగులొత్తేవారినే నియమించిన విషాం అడుగుజాడలలో శ్రీ బ్రహ్మానందరెడ్డి నడుస్తున్నారని ఆయన ఆరోపించారు.

"పీడకు మాత్రమే తెలంగాణా వాళ్ళంటారు. యదార్థానికి నియామకాలు లభించిన వారంతా తమను అనునిత్యం పొగిడే హరిదాసులు" అని శ్రీ అచ్యుతరెడ్డి విశదీకరించారు.

ప్రాంతీయపంపంలో మెజారిటీ బలంపై ముఖ్యమంత్రి వేరు ఆధారపడివున్నారని, అటువంటి పద్యులంతా రేపు ప్రత్యేక తెలంగాణా ఏర్పడే అవకాశాలు వచ్చినపుడు "జై తెలంగాణా" నినాదం చేయడంలో మొదటివారు కాగలరని విమర్శించారు.

ఈ వ్యాఖ్యతో కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి ఆగ్రహంతో ఇలా అన్నారు:

"తెలంగాణా సమస్య టూ స్వాములవల్ల ఏర్పడినదిగా పేర్కొంటూ మొట్ట ఆంధ్ర నాయకులను పొగిడింది మీరే".

కార్మిక మంత్రి వ్యాఖ్యకు శ్రీ అచ్యుతరెడ్డి ఇలా అన్నారు:

"గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే సంజీవరెడ్డి భుజాలు తడుముకొంటున్నారు.

తన ప్రసంగానికివస్తున్న అత్యంతరాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలను అపుచేయవలసిందని శ్రీ అచ్యుతరెడ్డి స్పీకరును కోరారు.

వివాదానికి రాబోవడం లేదని ఆయన అన్నారు.

"అపుసు నిజమే కావచ్చును. తెలంగాణా నాయకులు హరిదాసులు కావడం వల్లనే ఈస్థితి ఏర్పడింది. దీనిలో నేను పాలు వంచుకోవలసివస్తే వంచుకొంటాను" అని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

సమస్య పరిష్కారంలో వ్యక్తులు రాకూడదని, ప్రజాక్షేమం దృష్టితోనే సమస్యను పరిశీలించాలని అన్నారు.

# బంగ్లాదేశ్‌లో విముక్తి దళాల విజయ పరంపర

## రెండు రోజులలో గెరిల్లా దాడులతో పెక్కుమంది పాక్ సైనికుల హతం

అగర్తలా, సెప్టెంబర్ 1— బంగ్లాదేశ్ విముక్తిదళాల కమాండోలు ఆగస్టు 26, 28 తేదీల మధ్య బంగ్లాదేశ్ నైఋతి రంగంలో పెక్కుమంది పాకిస్తాన్ సైనికులను హతమార్చి, వంతెనలను పేల్చివేసి, వార్తా సంబంధాలను విచ్ఛిన్నంచేసి, సైనికుల పడవలను ఎనిమిదింటిని ముంచివేసి విజయాలను సాధించినట్టు తెలుస్తున్నది.

పరిహద్దుల అవలనుంచి అందుతున్న వర్తమానం ప్రకారం ఎనిమిది పడవలపై కమాండోలు దాడి జరిపినట్టు, 60 మంది సైనికులుగల పడవలను ముంచివేసినట్టు, కొమిల్లా రంగంలో బ్రాహ్మణ బారియాలో 62 మందిని హతమార్చినట్టు తెలుస్తున్నది.

మదాబ్‌పూర్, కాళికాపూర్, మీర్‌పూర్ ఖిలర్ బజార్ ప్రాంతాలలో ఆగస్టు 27, 28 తేదీలలో కనీసం 95 మందిని తుంపివేసినట్లు తెలుస్తున్నది.

వొఖాలీ జిల్లాలోని ఫెని, కొమిల్లా మధ్య ఉచికమ్యూని కేవన్లను 75 అడుగులపొడవుగల రోడ్డు వంతెనను డైనమైట్‌తో పేల్చివేసినట్టు కూడా పరిహద్దుల అవల నుంచి అందుతున్న వార్తలవల్ల తెలుస్తున్నది.

### కుష్టియా జిల్లాలో పాక్ సైనికుల వధ

కృష్ణాగర్, సెప్టెంబర్ 1— కుష్టియా జిల్లాలోని బొధాంగా పట్టణంలో సైనికగస్తీ దళంపై విముక్తిదళాలు దాడిజరిపి ఇద్దరిని వధించినట్టు తెలుస్తున్నది.

మొత్తంమీద విముక్తిదళాల గెరిల్లా దాడులు అవిచ్ఛిన్నంగా జరుగుతున్నాయి.

సిల్హెట్‌రంగంలో మలెర్గాన్ ప్రాంతంలోని ట్రాన్సిమిషన్ లైన్స్‌ను స్వాతంత్ర్య యోధులు విచ్ఛిన్నంచేశారు.

# "ప్రధాని సూచనలను ఆమోదించితీరాలి"

## ముఖ్యమంత్రికి ప్రజాసమితి సభ్యుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 1— నేడు రాష్ట్ర శాసనసభలో తెలంగాణా ప్రజాసమితి ఉప నాయకుడు శ్రీ అచ్యుతరెడ్డి "తెలంగాణా సమస్య గురించి ప్రధాని ఇందిర ప్రతిపాదనల అమలుకు సదవకాశం" ఇవ్వడానికి సంసిద్ధత తెలుపగా, కొత్త కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కటారి మునిస్వామి మాట్లాడుతూ, ఇబ్బందికరంగా తయారైన సమస్య పరిష్కారానికి ప్రత్యేక రాష్ట్రంగా ఆంధ్ర విడిపోవడమే మంచిదని అన్నారు.

ఒక సమస్య పరిష్కారం కోసం రూపొందిన ఏ సూత్రమైనా ఆచరణమైనదీ లేనిదీ అది అమలుజరిగే తీరునుబట్టి వుంటుందని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

ప్రధాని ప్రతిపాదనలను ముఖ్యమంత్రి అంగీకరించాలని శ్రీ రెడ్డి సూచించారు. ఆంధ్ర ప్రాంతం ముఖ్యమంత్రిగా మాత్రమే వ్యవహరించవలదని విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ ముఖ్యమంత్రిగా ఆయన వ్యవహరించాలని సూచించారు. ఆయన చేతలలో తెలంగాణా భద్రత కూడా వున్నదన్న సంగతి మరవరానిదని అన్నారు.

లెజిస్లేటర్ పదులపై తర్వాత ప్రారంభిస్తూ శ్రీ అచ్యుతరెడ్డి ఏవిధంగా అన్నారు.

ఈనాడు వ్యక్తుల ప్రాధాన్యం గురించి కాదు చూడవలసింది. వ్యక్తిగత దృష్టినుంచి పరిష్కారం చూడరాదు అని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

### చరిత్రాత్మక పోరాటం

చరిత్రాత్మకమైన తెలంగాణా ఉద్యమం ఏ ఒక్కరో ప్రారంభించినది కాదని ఆయన అన్నారు.

అది చాలాకాలంపాటు దోపిడీకి గురైన ప్రజల ప్రాణప్రకాశపు వెల్లువ అని అన్నారు.

ఈనాడు నాలోతున్న పరిష్కారం చాలా ముఖ్యమైనది. దానివల్ల ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య పూర్తి సమైక్యత ఏర్పడే అవకాశంవుంది అని శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు.

అలాగే అది విఫలమైతే ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు దారితీసే అవకాశంకూడా వుందని అన్నారు. అందుకే జాగ్రత్తగా నిజాయితీతో వ్యవహరించాలని ఆయన హెచ్చరించారు.

### "ప్రధాని అవగాహన చేసుకున్నారు"

నేడు తెలంగాణా పరిస్థితి తీవ్రతను ప్రధాని అవగాహన చేసుకున్నారని శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు. సమస్యకు పరిష్కారం చూడాలని ఆమె ఆతురతతో వున్నదన్నారు.

అయితే, విచిత్ర మేమంటే అసలు సమస్యేలేదు అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అనడమనని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

తెలంగాణా ప్రజలను వంతు వారీ పరచేందుకు కాను అన్ని తర్యలు తీసుకొన్నట్టు ముఖ్యమంత్రి చెబుతున్నారని, కాని నేను ముఖ్యమంత్రి అభిప్రాయం ప్రధాని అభిప్రాయం ఎలా పొసగగలవో ఆశ్చర్యంగా వున్నాని ఆయన అన్నారు.

పరిస్థితులు ఎలావుండనున్నప్పటికీ తెలంగాణా ప్రజలు తమను రెండవశ్రేణి పౌరులుగా చూసినంతవరకు తృప్తిపడజాలరని శ్రీ రెడ్డి ప్రకటించారు.

తమను సమాన ప్రతిపత్తితో చూస్తేనే ఆంధ్రప్రదేశ్‌లో వుండడం సాధ్యమని ఆయన అన్నారు.

అధికార కాంగ్రెసు సభ్యులు అత్యంతరాలతో ఎవిధంగాను రెచ్చిపోకుండా ఎంతో హుందాగా శ్రీ అచ్యుతరెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి తెలంగాణా సమస్య గురించి సూచించే పరిష్కారాన్ని తమ పార్టీ ఆమోదించగలదని, శ్రీమతి ఇందిర సూచనను ఆమోదించడం ముఖ్యమంత్రి వంతు అని అన్నారు.

ముఖ్యమంత్రి "ఎందుకు పనికిరాని వారివి" చేరడిని సమస్యను క్లిష్టం చేస్తున్నారని ఆరోపించారు.

ముఖ్యమైన పదవులలో తెలంగాణావారిని నియమించే పేరుతో ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు లేవి, స్వయం శక్తిలేక ఇతరులపై ఆధారపడే వారిని నియమిస్తున్నారని శ్రీ అచ్యుతరెడ్డి విమర్శించారు.

ప్రభుత్వం చేస్తున్న అటువంటి నియామకాలకు ఉదాహరణగా ఆర్.టి.సి. చైర్మన్ పదవిని పేర్కొన్నారు.

అడుగులకు మడుగులొత్తేవారినే నియమించిన విషాం అడుగుజాడలలో శ్రీ బ్రహ్మానందరెడ్డి నడుస్తున్నారని ఆయన ఆరోపించారు.

"పీడకు మాత్రమే తెలంగాణా వాళ్ళంటారు. యదార్థానికి నియామకాలు లభించిన వారంతా తమను అనునిత్యం పొగిడే హరిదాసులు" అని శ్రీ అచ్యుతరెడ్డి విశదీకరించారు.

ప్రాంతీయపంపంలో మెజారిటీ బలంపై ముఖ్యమంత్రి వేరు ఆధారపడివున్నారని, అటువంటి పద్యులంతా రేపు ప్రత్యేక తెలంగాణా ఏర్పడే అవకాశాలు వచ్చినపుడు "జై తెలంగాణా" నినాదం చేయడంలో మొదటివారు కాగలరని విమర్శించారు.

ఈ వ్యాఖ్యతో కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి ఆగ్రహంతో ఇలా అన్నారు:

"తెలంగాణా సమస్య టూ స్వాములవల్ల ఏర్పడినదిగా పేర్కొంటూ మొట్ట ఆంధ్ర నాయకులను పొగిడింది మీరే".

కార్మిక మంత్రి వ్యాఖ్యకు శ్రీ అచ్యుతరెడ్డి ఇలా అన్నారు:

"గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే సంజీవరెడ్డి భుజాలు తడుముకొంటున్నారు.

తన ప్రసంగానికివస్తున్న అత్యంతరాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలను అపుచేయవలసిందని శ్రీ అచ్యుతరెడ్డి స్పీకరును కోరారు.

వివాదానికి రాబోవడం లేదని ఆయన అన్నారు.

"అపుసు నిజమే కావచ్చును. తెలంగాణా నాయకులు హరిదాసులు కావడం వల్లనే ఈస్థితి ఏర్పడింది. దీనిలో నేను పాలు వంచుకోవలసివస్తే వంచుకొంటాను" అని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

సమస్య పరిష్కారంలో వ్యక్తులు రాకూడదని, ప్రజాక్షేమం దృష్టితోనే సమస్యను పరిశీలించాలని అన్నారు.

# "రష్యా, అమెరికా వ్యతిరేక ఉన్మాదానికి మనం లోనుకాబోము".

### ప్రధాని ఇందిర స్పష్టీకరణ

కలకత్తా, సెప్టెంబర్ 1— సోవియెట్ సంతాపం ఇండియా అనుసరిస్తున్నదన్న వాదనలను ప్రధాని ఇందిరా గాంధి నేడు ఖండించారు. "మనం సోవియెట్ వ్యతిరేక ఉన్మాదానికి గాని, అమెరికా వ్యతిరేక ఉన్మాదానికి కాని లోనయ్యేదిలేదు"అని ఆమె ప్రకటించారు.

ఇండియా అలీన విధానానికే కట్టుబడి వున్నదని, స్వతంత్రంగా సమస్యలపై నిర్ణయాలు చేయగలనని విశ్వసిస్తున్నదని ఆమె అక్కడే పత్రికా మార్గమని ఆమె అన్నారు.

అందరికీ తెలిసిన రెండు కూటాలు వున్నాయివి. 

# అభివృద్ధి కృషికి వనరుల సమీకరణ

## వచ్చే అక్టోబర్ 12 వ తేదీన ముఖ్యమంత్రులతో శ్రీ చవాన్ చర్చ

### గ్రామీణ ప్రాంతంలోని సంపన్నవర్గంపై పన్నులు విధించే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 31—

అభివృద్ధి కార్యక్రమాలకు, వనరుల సమీకరణకు సంబంధించిన సమస్యల పరిశీలనకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ వచ్చే అక్టోబర్ 12వ తేదీన రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రుల సమావేశం ఏర్పాటుచేశారు.

నాలవ ప్రణాళిక సమీక్షకు సంబంధించిన పత్రాన్ని గురించి జాతీయ అభివృద్ధి మండలి వచ్చే అక్టోబర్ 11,12 తేదీలలో పరిశీలిస్తుంది. జాతీయ అభివృద్ధి మండలి సమావేశానికి ముందు ప్రధాని అధ్యక్షతన ప్రణాళికా సంఘం సమావేశం జరుగుతుంది.

గ్రామీణ ప్రాంతంలో సంపద కొందరి చేతులలో కేంద్రీకరించి వుండడాన్ని విరోధించడానికి తాను రాష్ట్రాల ముఖ్యమంత్రులతోను, ఆర్థిక మంత్రులతోను సంప్రతింపులు జరపగలనని శ్రీ చవాన్ బడ్జెట్ సమావేశం సందర్భంలో పేర్కొన్నారు. ఈ విషయంలో రాజ్యాంగంలో కేంద్రానికి చాలా తక్కువ అధికారాలున్నాయి.

వ్యవసాయం లేదా వ్యాపారం ద్వారా వచ్చిన ఆదాయంపై పన్ను విధించడానికి శ్రీ చవాన్ సముఖతను ప్రదర్శిస్తున్నట్టు తెలుస్తున్నది.

గ్రామీణ ప్రాంతంలో ఆసమానతల తొలగింపు దర్యాప్తులోపాటు పన్నుల విధింపును గురించి కూడా శ్రీ చవాన్ ముఖ్యమంత్రులతోను, ఆర్థిక మంత్రులతోను చర్చిస్తారు.

## కాంగ్రెస్ ఎన్నికల చిహ్నం కేసు

### శీఘ్రంగా విచారణకు సుప్రీంకోర్టు ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 31— సుప్రీంకోర్టు నేడు కాంగ్రెసు ఎన్నికల చిహ్నం కేసు విచారణను శీఘ్రతరంచేయడానికి వీలుగా కార్యనిర్వహణకు సంబంధించిన కొన్ని సమస్యలను పరిష్కరించింది.

పాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలీ కొత్తకాంగ్రెసు పార్టీ "కాడి జోడెద్దులు" ఎన్నికల చిహ్నంగా కేటాయించాలన్న చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ ఉత్తరువుపై చేసిన అప్పీలును విచారణ జరపడానికి ఏతేదీ అనువుగా వుంటుందో తెలపడానికి ఆయనకు అవకాశమివ్వాలని కోర్టు నేడు నిర్ణయించింది.

కేసు స్టేట్‌మెంట్‌ను, రికార్డులను ప్రచురించడంలో ఉత్పన్నమైన సమస్యనుకూడా కోర్టు పరిష్కరించింది.

జనరల్ ఎన్నికలలో కాడి జోడెద్దుల గుర్తు వినియోగం గురించిన కేసులో కొత్త కాంగ్రెసుకు హక్కు వున్నదని పేర్కొంటూ తీర్పు ఇచ్చిన ఎలెక్షన్ విచారణ నడక్కను 15 రోజులలోగా దాఖలు చేయాలని సుప్రీం కోర్టు అధికార కాంగ్రెసుకు ఆదేశాలు ఇచ్చింది.

## "కేరళ మంత్రివర్గం విచ్ఛిన్నమయ్యే ప్రమాదం లేదు"

### కాంగ్రెస్ కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31— కేరళలో తమ పార్టీ ప్రభుత్వంలో చేరాలన్న ప్రతిపాదనను తిరస్కరించిన తరువాత ప్రస్తుత మంత్రివర్గం విచ్ఛిన్నమయే ప్రమాదం ఏర్పడ లేదని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ వివరించారు.

తమ పార్టీ నిర్ణయం అక్కడ రాజకీయ ఏర్పాట్లకు భంగం కలిగించబోదని ఆయన పత్రికా విలేకరులతో చెప్పారు.

మిత్రమ ప్రభుత్వం పట్ల తమ పార్టీ వైఖరిలో మార్పు వుండకపోవచ్చునని ఆయన అన్నారు.

అయితే ఎ. ఐ. సి. సి. రాష్ట్ర శాఖ మంచి ఇంతవరకు ఎట్టి సమాచారం అందలేదు.

---

కాశ, ఆగస్టు 31— తూర్పు బెంగాల్ ఉత్తర ప్రాంతంలోని పద్నాలుగు జిల్లాలలో కలరా సోకి 52 మంది మరణించారు. ఈ ప్రాంతం వరదలలో వుంది.

## పోలీసు జాగిలాలపై జరిగిన ఖర్చు

### అసెంబ్లీలో హోంమంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 31—

శ్రీ వేమయ్య అడిగిన ప్రశ్నకు హోంమంత్రి శ్రీ జె. వెంగళరావు అసెంబ్లీలో ఇచ్చిన సమాధానం చెబుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఏడు పోలీసుజాగిలాలు కలవని, వాటి పోషణకు 1969-70 లో 38,620 రూపాయలు, 1970-71 లో 43,405 రూపాయలు ఖర్చు అయినట్టు తెలియజేశారు.

### దిగువాగులూరు హరిజనుల విజ్ఞప్తి

శ్రీ వి. వి. రమణయ్య, శ్రీ సి. వి. కె. రావు అడిగిన ప్రశ్నకు హోంమంత్రి ఇచ్చిన సమాధానం చెబుతూ, చిత్తూరు జిల్లాలోని పుత్తూరు తాలూకాకు చెందిన దిగువాగులూరు హరిజనులు 1971 మే నెలలో తమ గ్రామంలోని ముప్ఫయిమంది పైగా హరిజనులను అవమానపరచి, హింసకు గురిచేసినట్టు తెల్పుతూ పంపిన మెమొరాండం తనకు పాంథిక సంక్షేమ శాఖ మంత్రికి అందినట్టు తెలియజేశారు.

వారి ఆరోపణల గురించి విచారణ జరిపినట్టు స్మశానాన్ని వినియోగించే విషయమై ఎగువాగులూరు, దిగువాగులూరు గ్రామాలలో తగాదా ఏర్పడగా పవన్ హిందువులు, హరిజనులు ఒకరిపై మరొకరు దౌర్జన్యాలు జరుపుకొన్నట్టు తేలిందని ఆయన చెప్పారు.

శాంతిని కాపాడడానికి పోలీసులు తగు చర్యలు తీసికొన్నట్టు మంత్రి తెలిపారు.

పంజాబ్‌లోవలె భిన్నులకు నిర్బంధ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదన పరిశీలనలో లేదని శ్రీ ఈశ్వరరెడ్డికి న్యాయశాఖమంత్రి శ్రీ ఎ. భగవంతరావు చెప్పారు.

తెలంగాణా ప్రాంతంలో నడిచేస్తున్న బై టిఫీస్, ప్రాసెస్‌సర్వర్ పదవులను పెన్షన్‌లకు యోగ్యమైనవిగా చేయాలని హైకోర్టు సిఫారసు చేసినట్టు ఈ విషయం ప్రభుత్వం పరిశీలనలో వున్నట్టు శ్రీ సి. జంగారెడ్డి ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

## జనసనర కనీస ధర పెంపుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 31— 1971-72 పంట కాలంలో ముడి జనపనార కనీస ధరను పెంచారు. ప్రభుత్వం ప్రకటన జారీచేశారు.

క్వింటాల్‌కు అదనంగా రు. 6.70 రైతులకు ఇప్పుడు మాట్లాడుతుంది.

# బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటానికి పూర్తి మద్దతు

## శరణార్థులకు ప్రధాని ఇందిర హామీ

కూచ్‌బిహార్, ఆగస్టు 31—

బంగ్లా స్వాతంత్ర్యయోధులకు ఇండియా పూర్తి మద్దతు వుంటుందని శ్రీమతి ప్రధాని ఇందిరా గాంధి శరణార్థులకు హామీ నిచ్చారు.

ఇక్కడకు 18 కిలోమీటర్ల దూరంలోగల దేశగురి శిబిరంవద్ద శరణార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ బంగ్లా ప్రజలకు ప్రయోజనదాయకమైన సమయంలో ఇండియా బంగ్లాదేశ్‌ను గుర్తిస్తుందని ఆమె చెప్పారు.

బంగ్లాదేశ్‌లో పరిస్థితి త్వరలో చక్కబడి శరణార్థులు భద్రతాభావంతో వెనుకకు వెళ్ళడానికి తగిన పరిస్థితులు నెలకొనగలవన్న ఆశాభావాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

శ్రీమతి గాంధి నేటి ఉదయం బాగ్‌డోగ్రాసుండి విమానంలో ఇక్కడికి వచ్చారు. శిబిరంవద్ద ఆమెకు శరణార్థులు ఘనమైన స్వాగతమిచ్చారు.

ఇండియాలో తమ ప్రభుత్వంవలెనే షేక్ ముజిబుర్ రహమాన్ బంగ్లాదేశ్ ప్రజలకు పేదరికాన్ని నిర్మూలిస్తానని వాగ్దానం చేశారని, అయితే, పాకిస్తాన్ సైన్యం కిరాతక చర్యలద్వారా అక్కడి వాతావరణాన్ని కల్లోలపరిచిందని ఆమె అన్నారు.

గుర్తింపు విషయం ప్రస్తావించి, బంగ్లాదేశ్‌ను గుర్తించబోయే ముందు దానివల్ల బంగ్లా స్వాతంత్ర్యోద్యమానికి కలిగే సహాయం గురించి ఆలోచించవలసి వుంటుందని ఆమె అన్నారు.

ఆమె వెంట వచ్చిన బెంగాల్ గవర్నర్ శ్రీ ధియాస్, కేంద్రమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే, భారత రెడ్ క్రాస్ సంస్థ చెయిర్మన్ మిస్ పద్మజా నాయుడు ప్రభృతులు వచ్చారు.

## పోతరాజు గండి ప్రాజెక్టు

### త్వరలో నిర్మాణం ప్రారంభం:

హైదరాబాద్, సెప్టెంబరు 1— పోతరాజు గండి ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరలో రాయలసీమ నిధులతో ప్రారంభిస్తామని ఇరిగేషన్ మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి నేడు శాసనసభలో పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టు వలన 690 ఎకరాలలో సాగు అవుతాయి.

## ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి గైర్‌హాజర్

### శాసనమండలి అధ్యక్షుని హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబర్ 1— పోయిన వారంనాడు శాసనమండలిలో ప్రశ్నలకు సమాధానం ఇవ్వవలసివున్న చిన్నతరహా పరిశ్రమల మంత్రి శ్రీ జి. సి. వెంకన్న సభకు రాకపోవడానికి నేడు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంకన్న ఇకముందు ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడవలసిందిగా మంత్రిని సభాధ్యక్షులు హెచ్చరించారు.

మంత్రి సందాయిషిస్తూ తాను శ్రీనగర్‌కు వెళ్ళినప్పుడు 30వ తేదీకి రాలేనని, నగరంలో వుండనట్లు తెలియజేయడం జరిగిందని, కాని ఆరోజు ఉదయం నగరానికి రావడం జరిగిందని, సభ జరుగుతున్నపుడు ఇంటోకూర్చుంటే బాగుండదని ఇక్కడకు రావడంజరిగిందని కాని నాశాఖకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు రాలేదని నా కార్యదర్శి ద్వారా తెలుసుకొని, వాటిని తీసుకరావడానికి సచివాలయంకువెళ్ళానను, ఆ కాగితాలను తీసుకొని ఇక్కడికి వచ్చే పరికి ప్రశ్నల వ్యవధి పూర్తికావడం చేత తానేమి చేయలేకపోయానని అన్నారు.

## "పెద్ద టెండర్లకు అనుమతించరాదు"

### ఈ మేరకు ఇంజనీర్లకు ఆదేశాలు ఇవ్వాలని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 1—

తగిన కారణాలు వుంటే తప్ప పెద్ద మొత్తం టెండర్లను పరిగణించరాదని ఇంజనీర్లకు ఉత్తర్వులు జారీచేయవలసిందిగా పబ్లిక్ అకౌంట్సు కమిటీ సూచించింది.

1970-71 సంవత్సరం పబ్లిక్ అకౌంట్స్‌పై కమిటీ ఏడవ నివేదికలో ఈ సూచన చేశారు. ఈ నివేదికను కమిటీ చెయిర్మన్ శ్రీ ఎన్. రామచంద్రరెడ్డి అసెంబ్లీకి సమర్పించారు.

ఖమ్మం జిల్లాలో గుబ్బలమంగి వాగుపై ఒక వంతెన (3.38 లక్షం అంచనాతో) నిర్మాణానికి టెండర్ల కోరగా. 1964 ఫిబ్రవరిలో 3.22 లక్షలకు ఒకటి, 3.54 లక్షలకు ఒకటి. మొత్తం రెండు టెండర్లు వచ్చాయని, పబ్లిక్ వర్క్సు శాఖ మొదటి టెండర్‌ను డిపార్టుమెంట్ తరుపున నీరు కొడిపోసే పరతుపై 3.27 లక్షలకు తగ్గించి దానిని ఆమోదించిందని నివేదికలో వివరించారు.

డిపార్టుమెంట్ ఒక కంట్రాక్టరుద్వారా నీరు తోడించగా, 760 రూపాయలు అంచనాకు బదులు 18,570 రూపాయలు ఖర్చు అయిందని వివరించారు

వివిధ శాఖల పనుల గురించి పరిశీలించిన కమిటీ పెక్కు సూచనలు చేసింది.

హైదరాబాద్‌లో స్టేడియం నిర్మాణం క్రీడామండలి తరుపున చేపట్టడం జరిగిందికనుక, మండలినుంచి 3.50 లక్షల రూపాయలను వసూలుచేయాలని కమిటీ సూచించింది. మండలి ఆ మొత్తం చెల్లించేలోపలే, మండలి ఆర్థిక స్థితి పరిశీలించిన తరువాత దానిని ఋణంగా కాని, లేదా గ్రాంటుగాకాని మంజూరు చేసే విషయం పరిశీలించాలని కమిటీ వివరించింది.

## విజయవాడ ప్రెస్ వ్యవహారాలు

### దర్యాప్తుచేస్తున్నట్టు మంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 1— విజయవాడ ప్రెస్ పబ్లిషింగ్ కాంప్లెక్స్ ముద్రణ విషయంలో జరిగిన అవకతవకల దృష్ట్యా కొందరు అధికారులను సస్పెండ్ చేసినట్టు మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నేడు శాసనమండలిలో వెల్లడించారు.

ఈ ప్రెస్ విజయవాడకు చెందినదే. అసలు చెల్లించవలసిన సొమ్ముకంటె హెచ్చు మొత్తం చెల్లించినట్టు అరోపణ వచ్చింది. ఈ విషయం అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు చేస్తున్నదని మంత్రి తెలిపారు.

# బెంగాల్‌లో దౌర్జన్యాలపట్ల ప్రధాని ఇందిర ఆవేదన

## "దుస్సాహసిక రాజకీయాలు" తగవని హితవు

కలకత్తా, సెప్టెంబరు 1—

పశ్చిమ బెంగాల్‌లో "దుస్సాహసికమైన రాజకీయాల"ను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు గట్టిగా ఖండించారు.

ఛత్ర పరిషత్తు, యువ కాంగ్రెస్ (కొత్త కాంగ్రెస్ శాఖలు)ల సంయుక్త సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ పై విధంగా గర్జించారు.

"రాష్ట్రంలో కొందరు ప్రజలు, నిర్మాణ కృషికి మారుగా దారుణమైన విధ్వంసక చర్యలకు దిగుతున్నారు." అని అన్నారు.

"కొందరు ఈ పరిణామాన్ని హింసాయుత రాజకీయాలు అని పిలుస్తున్నారు. కాని ఇది దుస్సాహసిక రాజకీయం అని నేను అంటాను" అని ప్రధాని ఇందిర చెప్పారు.

కొందరు గుడ్డి విధ్వంసం వినాదానికి ఎందుకు అలవాటు పడారో తనకు ఆశ్చర్యం కలిగిస్తున్నదని అన్నారు.

"ఈ విధ్వంసకాండను పోలీసులు ఒక్కరే అదుపు చేయలేరు. ప్రజలు కూడా అప్రమత్తులై వుండాలి, హింసాకాండను ఎదుర్కొనడానికి ముందుకురావాలి. ఈ విధ్వంసకాండకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారం జరపాలి" అని శ్రీమతి గాంధి అన్నారు.

"ఏ లక్ష్యాలు సాధించాలని అనుకుంటారో ఆ లక్ష్యాలను హింసాచర్యలు, హత్యాకాండ ఎప్పుడూ ఒడించి తీరుతాయి" అని ఆమె అన్నారు.

స్వల్పమైన లక్ష్యాలకోసం "సత్యాగ్రహం వంటి శక్తివంతమైన సాధన"కు దిగడం తగదని కూడా ఆమె చెప్పారు.

ఈ ఎత్తుగడలు ఈ ఎద్దుల విలువనే కించపరుస్తున్నాయని ఆమె అన్నారు.

### సమైక్య కృషి

కొందరు నిరుద్యోగం గురించి, పరిపాలనలో అవకతవకల గురించి చెప్తున్నారని, కాని లక్ష్యాలు సాధించడానికి అవి బంగ్లాదేశ్ కావచ్చు ఆర్థికాభివృద్ధి కావచ్చు, విద్యా సంస్కరణకావచ్చు - వాటి పరిష్కారానికి కావలసింది ప్రజల సమైక్యత అని శ్రీమతి గాంధి అన్నారు.

### బంగ్లా సమరం

బంగ్లాదేశ్‌లో నేడు ఆయుధాలు సరిగా లేని యువకులకు, ఆయుధాలతో వున్న సుశిక్షితులైన సైన్యానికి మధ్య సంకుల సమరం సాగుతున్నదని శ్రీమతి గాంధి అన్నారు.

"మన యువకులు కూడా బంగ్లా యువకుల మాదిరి యోధులు అయినట్టయితే, మన లక్ష్యాలుకూడా నెరవేరుతాయి" అని శ్రీమతి గాంధి అన్నారు.

### "యువకుల వాణిని వినిపించుకోవాలి"

"నేడు ప్రపంచ వ్యాపితంగానే యువకులు కదలబారుతున్నారు. ఇది ఇండియాలో పరిణామమేకాదు. అన్ని చోట్లా వుంది. యువకుల వాణిని మనం వినిపించుకోవాలి" అని ఆమె చెప్పారు.

నిజమే, దేశంలో పెనుమార్పులు, గొప్ప మార్పులు రావలసిన అవసరం వుంది. నేను కాదనను. కాని అందుకు త్యాగాలు అవసరం. యువకులు బహ్యకృషిలో పాల్గొనాలి" అని ఆమె అన్నారు.

ఉత్పత్తిని పెంచవలసిందే నిరుద్యోగం తొలగదని అన్నారు.

అన్ని సమస్యలకు ప్రభుత్వాన్ని నిందించితే లాభం లేదు, ప్రజలు ముందుకు రావిదే పరిపాలనా నిర్వహణ సాధ్యంకాదు అని ఆమె అన్నారు.

స్వాతంత్ర్య పోరాటకు ఇరుగు పొరుగు దేశాలలో వేలాదిమంది యువకులు తమ జీవితాలను త్యాగంచేస్తున్నారని. ఇక్కడ కూడ దేశ భవిష్యత్తును తీర్చి దిద్దడానికి యువకులు ముందుకురావాలని ఆమెకోరారు.

## 'చిక్కు సమస్యల పరిష్కారానికి తోడ్పడండి'

### యువకులకు ప్రధాని ఇందిరా గాంధి విజ్ఞప్తి

కలకత్తా, సెప్టెంబరు 1— పశ్చిమ బెంగాల్ సమస్యలు యావత్తు దేశం సమస్యలుకూడానని, యువకులు, విద్యార్థులు వీటి పరిష్కారానికి ప్రభుత్వంతో సహకరించాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కోరారు.

రాజభవన్‌కు వచ్చిన యువకులను ఉద్దేశించి ఆమె పై విజ్ఞప్తి చేశారు.

తీవ్రమైన సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే తీవ్రమైన పరిణామాలు రాగలవని ఆమె అన్నారు.

హింసా విధానం, వ్యక్తుల హత్యకు వ్యతిరేకంగా యువకులు ప్రచారం సాగించాలని ఆమె కోరారు.

శాంతి వాతావరణం వుంటే పారిశ్రామికవేత్తలు కొత్త పరిశ్రమలు పెట్టగలరని, అప్పుడు నిరుద్యోగం పరిష్కారం కాగలదని ఆమె అన్నారు.

## "ప్రజల బాధలను స్వప్రయోజనాలకు వినియోగించే పార్టీలు"

### ప్రధాని ఇందిర విమర్శ

పాల్టా (24 పరగణాలు) సెప్టెంబర్ 1— పౌర సదుపాయాలు కొరవడిన కారణంగా కలకత్తా పౌరుల బాధలను రాజకీయ స్వప్రయోజనాలకు వినియోగించుకొంటున్న రాజకీయ పార్టీలను ప్రధాని ఇందిరా గాంధి నేడిక్కడ మాట్లాడుతూ తీవ్రంగా విమర్శించారు.

ఇక్కడి వాటర్ వర్క్సు వద్ద నీటి సరఫరా పథకాన్ని ప్రారంభిస్తూ ఆమె ఈ విమర్శ చేశారు.

కలకత్తా సమస్యలు బృహత్తరమైనవని, ఒక్కరోజులో పరిష్కారం కాజాలవని ఆమె అన్నారు.

వీటి పక్షాయి పథకం కింద, పాల్టావాటర్ వర్క్సునుంచి నిత్యమూ 14 కోట్ల గ్యాలన్ల నీరు సప్లయి అవుతుందని మేయర్ చెప్పారు.

### ఉద్యోగుల సర్వీసు సమస్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 1— సుప్రీం కోర్టు, హైకోర్టు తీర్పులు ప్రాతిపదికపై కేంద్ర ప్రభుత్వం విద్యార్థులను ఎలా అమలుపరిచింది వివరాలను తెలియజేయవలసిందిగా ప్రాంతీయ సంఘం పవ్ కమిటి ప్రభుత్వాన్ని కోరింది.

సర్వీసు సమస్యలపై ఈ ఉపసంఘం ప్రభుత్వాన్ని అలా కోరింది.

# బోనస్ హెచ్చింపుకు వీలుగా చట్టం సవరణ

## కార్మికశాఖ పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో సభ్యుల సూచన

న్యూఢిల్లి, ఆగస్టు 31—

కనీసపు బోనస్ చెల్లింపును నాలుగునుంచి 8 1/3 శాతానికి పెంచడానికి వీలుగా బోనస్‌చట్టాన్ని సవరించాలని కార్మికశాఖ సంప్రతింపుల సంఘం సభ్యులు కోరారు.

బోనస్ చట్టంక్రిందరైల్వే, తపాలాశాఖ, రక్షణ సంస్థలలో పారిశ్రామిక కార్మికులకు కూడా సౌకర్యాలు కల్పించాలని కోరారు.

బోనస్ చట్టం అమలు జరుగుతున్న తీరు గురించి ప్రభుత్వం పరిశీలించి వివేదికను కార్మిక మహాసభలో చర్చకు పెడుతుందని కార్మిక శాఖ మంత్రి శ్రీ ఖాడ్కిలర్ చెప్పారు.

ఈ చర్చలను దృష్టిలో పుంచుకుని ప్రభుత్వం ఒక నిర్ణయం చేస్తుందని, సవరణ బిల్లు తీసుకువస్తుందని ఆయన వివరించారు.

సవరణ బిల్లును పార్లమెంటు శీతాకాల సమావేశంలోనే ప్రవేశపెడతారా అన్న ప్రశ్నకు వీలైన సంతవరకు ప్రయత్నిస్తామని, అయితే ఇది త్రైపాక్షిక సంఘం వైఖరిపై ఆధారపడి వుంటుందని మంత్రి చెప్పారు.

కార్మిక మహాసభలో ఒక అంగీకారానికి రావడానికి తొడ్పడే విమిత్తం ముందు యజమానులకు, ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య సంప్రతింపులు జరగాలని ఆయన సూచించారు.

రైల్వేలలో, తపాలా శాఖలోని పారిశ్రామిక కార్మికులకు కూడా బోనస్ చట్టం వర్తింపచేసే అంశాన్ని పరిశీలించగలనని ఆయన చెప్పారు.

## రాజమండ్రి మ్యూజియం రిసెర్చి లైబ్రరిగా అభివృద్ధిచేయాలి

### పురవస్తుశాఖ డైరెక్టర్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, సెప్టెంబరు 1— రాష్ట్ర పురావస్తువులు మ్యూజియంల శాఖ డైరెక్టరు శ్రీ మహమ్మద్ వహీద్‌ఖాన్ ఇటీవల ఇక్కడి ఆంధ్ర సాహిత్య పరిషత్ భవనాన్ని సందర్శించి పరిషత్తు గ్రంథాలయంలోని ప్రాచీన కళావత్రి గ్రంథాలు మొదలైన వాటిని పరిశీలించారు.

పరిషత్తు అధ్యక్షుడు శ్రీ దంటు భాస్కరరావు డైరెక్టర్ శ్రీ వహీద్‌ఖాన్‌కు స్వాగతం చెప్పి సాహిత్య పరిషత్తు చరిత్రను, సంస్థ ద్వారా జరిగినకృషిని వివరించారు. 1911 వ సంవత్సరంలో స్వర్గీయ జయంతి రామయ్య పంతులు స్వర్గీయ పిఠాపురం. బొబ్బిలి. వెంకటగిరి రాజాల తోడ్పాటుతో ఈ సంస్థను ఇక్కడ ఏర్పాటుచేశారని అన్నారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు సంబంధించిన కళావత్రి గ్రంథాలను, ప్రాచీనకవులు రచించిన అపూర్వ గ్రంథాలను పరిషత్తు ద్వారా సేకరించి వాటిని భద్రపర్చడం జరిగిందని శ్రీ భాస్కరరావు చెప్పారు.

ఆంధ్ర సాహిత్య పరిషత్తు పుస్తకభాండాగారాన్ని ఒక పరిశోధనా సంస్థగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు.

రాజమండ్రిలోని రాళ్లబండి సుబ్బారావు మ్యూజియం భవనాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని దానిని పరిశోధన గ్రంథాలయంగా అభివృద్ధి చేయాలని. కాకినాడలో అధునాతన పద్ధతులతో ఒక మ్యూజియం ఏర్పాటు చేయాలని పురావస్తుశాఖ డైరెక్టర్ సూచించారు.

ఈ ప్రతిపాదనను పరిశీలించడం జరుగుతుందని డైరెక్టర్ శ్రీ వహీద్‌ఖాన్‌కు శ్రీ భాస్కరరావు చెప్పారు. శ్రీ మహ్మద్ వహీద్‌ఖాన్ ఇక్కడి ఆంధ్ర సారస్వత పరిషత్తు గ్రంథాలయంలో భద్రపరచిన కళావత్రి గ్రంథాలను హైదరాబాదులోని ప్రాచ్య లిఖిత గ్రంథాల గ్రంథాలయం పరిశోధనా కేంద్రానికి బదిలీచేసేవిషయంగురించి పరిషత్తు అధ్యక్షులు శ్రీ భాస్కరరావుతో చర్చలు జరపడానికి కాకినాడకు వచ్చారు. ఆయన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. మాలకొండయ్యతో కలిసి ఇక్కడి ఆంధ్ర సాహిత్య పరిషత్తును సందర్శించారు.

## అసెంబ్లీలో ఛలోక్తి

హైదరాబాద్, ఆగస్టు 31— శ్రీమతి టి. ఎన్. అనసూయాదేవి లోగుట్టు పెద్ద మాళ్ళకెరుక అన్నట్టు సోషల్ వెల్ఫేర్ శాఖ వ్యవహారాలన్నీ మంత్రి పెద్దమాళ్ళుగారికే తెలియాలి.

## వరదరాజస్వామి ప్రాజెక్టు శంకుస్థాపన రాయి

హైదరాబాద్, సెప్టెంబర్ 1— వరదరాజస్వామి ప్రాజెక్టుకు పునాది రాయి వేసిన ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావును ఆ రాయిని తొలగించేందుకు మళ్ళీ తీసుకు పోవలసిందిగా శాసనమండలి అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి సభలో నవ్వులమధ్య శ్రీ మద్ది సుబ్బారెడ్డికి సలహా యిచ్చారు.

శ్రీ సుబ్బారెడ్డి రాయలసీమ అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఈ ప్రాజెక్టుకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు ఇంతవరకు దానిని చేపట్టడం జరగలేదు. ఉప ముఖ్యమంత్రికి అగౌరవం కలిగించడానికే అన్నప్పుడు సభాధ్యక్షుడు పై సలహా యిచ్చారు.

## జంటనగరాలలో చౌకబియ్యం సరఫరా

### శాసనమండలిలో మంత్రి వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 1— జంటనగరాలలో రూపాయికి కిలో బియ్యం అమ్మడానికి మరికొన్ని కేంద్రాలను నెలకొల్పడానికి కలెక్టర్‌కు తగు ఆదేశాలను రెండు రోజులలో ఇవ్వడం జరుగుతుందని పౌర సరఫరా శాఖమంత్రి శ్రీ అనం సంజీవరెడ్డి నేడు శాసనమండలిలో తెలిపారు.

జంటనగరాలలోని నాలుగు నూతన బజార్లలో చౌకబియ్యం కొనుగోలుకు పెద్ద పెద్ద బార్లతో ప్రజలు నిలుచుంటారని జనసంఘం సభ్యుడు శ్రీ వి. రామారావు ప్రశ్నోత్తరాల సమయం తరువాత మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

## శ్రీశైలం దేవస్థానం అధికారిపై ఆరోపణ

### దర్యాప్తుకు ఐ.ఎ.ఎస్.ఆఫీసర్‌ను నియమించినట్టు శాసనసభలో మంత్రి శ్రీ రామలింగరాజు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 1—

శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి గోవర్ధనరెడ్డి పైనగల తీవ్రమైన ఆరోపణలపై దర్యాప్తు చేయవలసిందిగా ఒక ఐ.ఎ ఎస్. ఆఫీసర్‌ను ఆదేశించినట్టు దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రామలింగరాజు నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీ టి. సి. రాజన్, ఇంకా తొమ్మిది మంది సభ్యులు తెచ్చిన సావధాన తీర్మానానికి సమాధానం చెబుతూ, ఆరోపణలు నిజమైనవని ఋజువైన పక్షంలో ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పై చర్యగైకొనడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చర్యలపై ఆరోపణలు చేస్తూ శ్రీ పూల సుబ్బయ్య దరఖాస్తు చేశారని దర్యాప్తు చేయవలసిందిగా దేవాదాయశాఖ కమిషనర్‌ను ఆదేశించినట్టు శ్రీ రామలింగరాజు వివరించారు.

మరొకరితో దర్యాప్తు జరిపించాలని శ్రీ పూల సుబ్బయ్య కోరగా మంత్రి ఒక ఆఫీసర్‌ను నియమించారు.

తొలుత శ్రీ టి. సి. రాజన్, శ్రీ పి. నరసింగరావు, శ్రీ ఆర్. మహానంద తీర్మానంపై మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైనగల ఆరోపణలను తెలియజేశారు. దర్యాప్తు జరిపించాలని కోరారు.

సావధాన తీర్మానంపై చర్చసందర్భంలో పాత కాంగ్రెసు నాయకుడు డాక్టరు టి. వి. ఎస్. దేవతిరావుకు, మంత్రికి మధ్య తీవ్రమైన వాగ్యుద్ధం జరిగింది.

వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించాలని స్పీకర్ ఆదేశించారు.

శ్రీ బద్రివిశాల్ పిట్టి తెచ్చిన సావధాన తీర్మానంపై పురపాలక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ చెంచు రామానాయుడు మాట్లాడుతూ, కడచిన సంవత్సరం వరదలవల్ల హైదరాబాద్ నగరంలోని ప్రజలు నష్టాలను గురికాగా ప్రభుత్వం గైకొన్న సహాయక చర్యలను వివరించారు.

సహాయక చర్యల నిమిత్తం భారత ప్రభుత్వం 2 కోట్ల రూపాయలను గ్రాంటు ఇచ్చినట్టు మంత్రి చెప్పారు.


## సౌత్ ఇండియా ట్రేడింగ్ కార్పొరేషన్

(రిజిష్టర్డు)

### హైద్రాబాద్

## కావలెను

మా కొత్త బ్రాంచీలలో (త్వరలో ప్రారంభమగును) విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, రాజమండ్రి, విశాఖపట్టణం, ఖమ్మంమెట్టులలో దిగువ ఉద్యోగములలో పనిచేయుటకు తగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు 14-9-1971 తేదీ లోపు యీ ఆఫీసుకు అందునట్లు దిగువ సంతకముదారుచే కోరబడుచున్నవి.

1. బ్రాంచి మేనేజరు: 7 గురు — స్వతంత్రంగా బ్రాంచిని నడపగల పద్ధతిలో ఫస్టు లేదా సెకండ్ క్లాసు గ్రాడ్యుయేటు. జీతము రు. 250/- + రు. 75/- (ఇతర అలవెన్సులు)
2. అసిస్టెంటు బ్రాంచి మేనేజరు: 14 గురు — గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యత యివ్వబడును. పి.యు.సి. వారు కూడ దరఖాస్తు చేయవచ్చును. జీతము రు.200/- + 60/- (ఇతర అలవెన్సులు)
3. డెవలప్‌మెంటు ఆఫీసరు: 15 గురు — ఇంటర్మీడియెట్స్ దరఖాస్తుచేయవచ్చును. జీతము రు. 200/- + 60/- (

## ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ

క్యాంపు ఆఫీసు : దిల్‌కుష్, హైదరాబాద్-4

ప్ర క ట న నెం. 10/A CAD. IX/71.

తేదీ. 27-8 1971

1971-1972 విద్యా సంవత్సరంలో యం. యస్‌సి. (అగ్రి) మరియు యం. యస్‌సి. (వెటరినరీ సైన్సు) డిగ్రీ కోర్సులలో ప్రవేశములు.

(ఎ) అగ్రికల్చరల్ బాటనీ (బి) అగ్రికల్చరల్ కెమిస్ట్రి మరియు (సి) ఎంటొమాలజీలలో యం. యస్‌సి. (అగ్రి) డిగ్రీ కోర్సులు బాపట్ల అగ్రికల్చరల్ కాలేజీలను; మరియు శ్రీ వెంకటేశ్వర అగ్రికల్చరల్ కాలేజి తిరుపతిలో (ఎ) హార్టికల్చర్ (బి) అగ్రోనమీ మరియు (సి) ప్లాంట్ పాథాలజీలలోను, మరియు కాలేజీ ఆఫ్ వెటరినరీ సైన్సులో (ఎ) పాథాలజీ (బి) పరసిటాలజీ (సి) మైక్రోబియాలజీ (డి) వెటరినరీ మెడిసిన్ (ఇ) సర్జరీ (అబ్‌స్టెట్రిక్స్ మరియు గైనకాలజీ) (యఫ్) యానిమల్ సైన్స్ విభాగములలో యం. యస్‌సి (వెటరినరీ సైన్సు) డిగ్రీ కోర్సులోను ప్రవేశమునకు విర్ణీత ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి.

పైన పేర్కొన్న కోర్సులలో ప్రవేశమునకు దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టసుకు రు. 2/- స్వయంగా లేదా మని ఆర్డరు ద్వారా చెలించి రిజిస్ట్రారు. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ, కాంప్ ఆఫీసు దిల్‌కుష్. హైదరాబాద్-4 వారి నుండి పొందవచ్చును. దరఖాస్తు ఫారములు. ప్రాస్పెక్టసు పోస్టు ద్వారా పొందగోరువారు అభ్యర్థనలో పూర్తి అడ్రసు తెలియపరుస్తూ రు. 2/-లకు రశీదు జతపరచవలయును.

ప్రవేశమునకు అర్హత :

యం.యస్‌సి. (అగ్రి):- యం యస్‌సి. (అగ్రి) కోర్సులోని పైన పేర్కొన్న ఆరు మేజరు సబ్జెక్టులు చదువుటకు ప్రవేశముకొరకు అభ్యర్థులు ఈ యూనివర్శిటీ లేదా ఉస్మానియా లేదా ఆంధ్ర లేదా శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలో బాచులర్స్ డిగ్రీ లేదా ఈ యూనివర్శిటీచే గుర్తించబడిన సమాన పరీక్ష, కనీసం సెకండ్ డివిజన్‌లో పాసై వుండాలి. మరియు ఇంటర్నల్ అసెస్‌మెంటు సిస్టంకింద గ్రాడ్యుయేషన్ (బి. యస్‌సి. అగ్రి) రిక్వయిర్ మెంట్సు పూర్తిచేసి వుండి మరియు కనీసం సరాసరి 2.50 గ్రేడ్ పాయింట్స్ పొందినవారు కూడ ప్రవేశమునకు అర్హులు.

సర్వీసులోవున్న టీచర్లు, రిసెర్చి మరియు ఈ యూనివర్శిటీక్రింద కాలేజీలు మరియు రీసెర్చి సెక్షన్‌లలో మరియు అగ్రికల్చర్, మరియు యానిమల్ హస్బెండరీ డిపార్టుమెంటులలో అయిదు సంవత్సరములకు తక్కువ కాకుండా రెగ్యులర్ సర్వీసులో వున్న వారికి యం.యస్‌సి. (అగ్రి) మరియు యం.యస్‌సి. (వెటరినరీ సైన్సు) కోర్సులలో తగిన సీట్లు రిజర్వు చేయబడినవి. ప్రత్యేక సందర్భాలలో అవసరమనుకొన్నచో యీ కేటగిరీ అభ్యర్థులు ప్రవేశమునకు సంబంధించిన రూల్సు సడలింపబడవచ్చును.

అన్నివిధముల పూర్తిచేసిన దరఖాస్తులు రిజిస్ట్రార్, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ వారికి 25-9-1971 నాటికి లేదా ఆలోపుగాని చేరాలి.

గడువు తేదీ తర్వాత చేరు దరఖాస్తులు పరిశీలింపబడవు.

నోటు : (i) యం. యస్‌సి. (అగ్రి) మరియు యం.యస్‌సి. (వెటరినరీ సైన్సు) డిగ్రీ కోర్సులలో-తెలంగాణా ప్రాంతం నుంచి వచ్చిన అభ్యర్థులకు ప్రతి మేజరు పేర్లలోను కనీసం 35 % మొత్తం సీట్లు రిజర్వుకాబడినవాటితో సహా రాజేంద్రనగర్‌లోని కాలేజి ఆఫ్ అగ్రికల్చరల్ మరియు కాలేజి ఆఫ్ వెటరినరీ సైన్సులోను లభించు సీట్లు త్వరలో తెలియపర్చబడును.

(ii) యం.యస్‌సి. (అగ్రి) మరియు యం.యస్‌సి. (వెటరినరీ సైన్సు) కోర్సులలో ప్రవేశమునకు పైన పేర్కొన్న అర్హతలు కలిగివున్న తెలంగాణా ప్రాంతపు అభ్యర్థులు బాపట్ల, తిరుపతి కాలేజిలో ప్రవేశమునకు దరఖాస్తు చేయుటకు అర్హులు. దరఖాస్తులు యిప్పుడు కోరబడుచున్నవి. 1970-1971 విద్యాసంవత్సర కాలములో బి.వి.యస్‌సి. కోర్సులో పైనల్ సంవత్సరములో వున్న తెలంగాణాప్రాంతపు అభ్యర్థులకు పెండింగ్ ఆఫ్ వెటరినరీ సైన్సులో తెలియపర్చబడిన సబ్జెక్టులలో కనీసం 35 % సీట్లు పూర్తి చేయకుండా వుండబడును. ఈ సీట్లకు అడ్మిషన్లు ఆ తర్వాత జరుగును.

క్యాంప్ ఆఫీసు : "దిల్‌కుష్",
హైదరాబాద్-4.

యం. యస్. భారతి,
వర్ రిజిస్ట్రార్.

# వర్గీకృత ప్రకటనలు

### వివాహ ప్రకటన

కమ్మకులము. 7 ఎ. భూమి మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లమో, ఉద్యోగము చేయుచున్న వానికి తగిన గ్రాడ్యుయేట్ లేదా ఎస్.ఎస్.ఎల్.సి వధువుకావలెను వివరములకు బాక్స్ నెం.1121 C/o ఆంధ్రజ్యోతి. విజయవాడ.2

### టెండరు నోటీసు

పంచాయతీ సమితి కార్యాలయం, పాచిపెంట

(ఆర్. సి నెం. 1307/71 బి)

శ్రీకాకుళం జిల్లా పాచిపెంట పంచాయతీ సమితిలో ప్రారంభింపబడనున్న "క్రిషి" Creche) కేంద్రమునకు అవసరమయిన ఎర్నిచరు యిత్తడి, అల్యూమినియం మరియు హింగాలియం వంట పాత్రలు, తడితుండులుగు సామగ్రి సుమారు 2 600/- విలువ గలవి సరఫరా చేయుటకు గాను సీలువేసిన టెండర్లు సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచే తేది 15-9-71 దీ వరకు కోరబడుచున్నవి. అదే రోజున మధ్యాహ్నం గం॥ 3-00 లకు హాజరయిన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరవబడును. టెండరు షెడ్యూలు సమితి కార్యాలయము పనిచేయు వేళలో తే. 10-9-71 నుండి 14-9-71 వరకు జరీదుకు లభించును. షెడ్యూలు ఫారము ఖరీదు రు. 5/-లు సమితి సాధారణ నిధులకు రసీదు ఎర్పాటు చేసి పొందవలెను. టెండరు దాఖలు చేయుగోరువారు టెండరు ధరావతు సొమ్ము రు. 125/- లు సమితి సాధారణ నిధికు చెల్లించి టెండరుతో దాఖలు చేయవలెను. పక్కలయి చేయవలసిన పరికరములు తదితర వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. షెడ్యూలు దాఖలా సామగ్రి తే. 30-9-71దీ లోగా సమితి కార్యాలయములో అప్పగింపవలెను.

(సం) కె వి రమణారావు,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు
28 8-71 పాచిపెంట.

### కనపడుటలేదు

బి. వేణుగోపాలరామేశ్వరరెడ్డి, వయస్సు 15 సం॥రు. ఎత్తు 5 అడుగులు. రంగు దామరపాయ. ఒక్కపలదన. కోలమొహము. తలపై నాలుగు మచ్చలు రూపాయి సైజులో వుండును. బొంగురుగొంతుతో మాట్లాడును. గత రెండు మాసములుగా కనపడుటలేదు. అచూకీ తెలిసిన వారికి తగు బహుమానం ఇవ్వబడును. బి. కొండారెడ్డి.
బి. డి. ఓ. గద్వాల.
మహబూబ్‌నగర్ జిల్లా.

### ప్ర క ట న

పామర్రు గ్రామ పంచాయతీ

1971-72 సం॥నకు పామర్రు గ్రామ పంచాయతీ ఏరియాలో రోజువారి ఆదాయ వసూలు చేసుకొను హక్కును బొమ్మారెడ్డి పుట్టారెడ్డిగారి కుమారుడు రామిరెడ్డిగారు పాట పాడియున్నారు. పదరు బొమ్మారెడ్డి రామిరెడ్డిగారు ది 23-8-71 వ తేదీన చనిపోయారు. కావున వారికి 1971-72 సం॥లో మిగిలిన కాలములో ఆదాయ వసూలు చేసుకొనే హక్కు అనుభవించుటకు అర్హత కలిగిన వారసులు ఉన్న ఎడల వారు ఈ ప్రకటన జరిగిన రోజు లగాయితు 7 (ఏడు) దినములలోగా ఈ పంచాయతీ స్పెషల్ ఆఫీసరు వారికి గాని, వారి అనుమతి పొందిన వారికిగాని అర్జీ దాఖలు చేసికొని వారి హక్కు స్థిరపరచుకొని పంచాయతీ అనుమతితో ఆదాయ వసూలు చేసికొనవలయును పై తెలిపిన వ్యవధిలోపుగా దరఖాస్తు పంచాయతీకి అందనిఎడల వారసులు లేనట్లు భావించి 1971-72 సం॥రములో మిగిలిన కాలమునకు ఆదాయ వసూలు చేసికొనే హక్కు వేలం చేయబడునని యిందుమూలముగా ప్రకటింపడ్డదనది.

(సం) యం. సుబ్రహ్మణ్యం.
తే. 31-8-71. స్పెషల్ ఆఫీసరు.

# దేశంలో నత్రజని ఎరువుల తయారీ

## 1971-72 లో పదిలక్షల టన్నులు మించవచ్చునని వార్షిక నివేదికలో వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31— దేశంలో నత్రజని ఎరువుల తయారీ 1971-72 సంవత్సరంలో పది లక్షల టన్నులు మించుతుంది.

భారత ఎరువుల ఉత్పత్తి సంఘం చేసిన ఎరువుల ఉత్పత్తి వార్షిక సమీక్షను బట్టి 1971-72లో నత్రజని ఎరువుల ఉత్పత్తి 10,43,000 టన్నులు వుంటుందని తెలుస్తున్నది.

నత్రజని ఎరువుల ఉత్పత్తి 1969-70లో 7,30, 229 టన్నులు, 1970-71 లో 8 79 800 టన్నులు.

1969-70 లో నత్రజని ఎరువులను 13 60, 320 టన్నుల మేరకు వినియోగించారు. 1970-71 సంవత్సరానికి అంచనా వేయబడిన నత్రజని ఎరువుల వాడకం 14 25, 584 టన్నులు. 1971-72లో ఈ ఎరువుల వాడకం 16, 25, 000 టన్నుల వరకు వుండవచ్చునని అంచనా వేశారు.

అందువల్ల, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇండియా అరు లక్షం టన్నుల నత్రజని ఎరువులను దిగుమతిచేసుకొనవలసి వుంటుంది.

అదికోత్పత్తి విస్తరణాలు, బహుళ పంటల పథకాలు వంటి వ్యవసాయ కార్యక్రమాల వల్ల నత్రజని ఎరువుల వాడకం బాగా హెచ్చిందని సమీక్షలో వివరించారు.

దేశంలో వి ఎరువుల కర్మాగారాలు పూర్తి ఉత్పత్తులు సాధించలేకపోవడానికి ముడి వస్తువుల విద్యుచ్ఛక్తి కొరత, కార్మికులలో అశాంతి, దిగుమతిచేసుకున్న ఎరువులు అధికంగా నిరుపయోగచేయడం వగైరా కారణాలని వివరించారు.

1971-72లో ఫాస్పేటు ఎరువుల ఉత్పత్తి 2,75 000 టన్నులు వుంటుందని అంచనా వేస్తున్నారు ఈ ఎరువుల వాడకం ఈ సంవత్సరంలో 5.40 000 టన్నుల వరకు వుంటుందని అంచనా వేస్తున్నారు.

## 'బంగ్లాదేశ్‌ను వెంటనే గుర్తించాలి'

### శాసనమండలిలో ఏకగ్రీవంగా తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 31— బంగ్లాదేశ్ సమస్యపై శాసనమండలిలో సభా నాయకుడు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

సభాధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి దర్బారులో పాల్గొంటూ బంగ్లాదేశ్ ప్రజలు సాగిస్తున్న స్వాతంత్ర్య పోరాటఘట్టం ప్రపంచ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోగలదని పేర్కొంటూ, బంగ్లాదేశీయులు చేస్తున్న త్యాగాలను ప్రస్తుతించారు.

బంగ్లాదేశ్ వల్ల ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తీసుకొంటున్న నిర్ణయాలను, అనుసరిస్తున్న విధానాలను ఆమోదిస్తున్నట్లు సభవారు తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకొంటున్న అమెరికా, పీడితప్రజల ఉద్ధరణకు కంకణం కట్టుకున్నానని చెప్పే చైనా పాకిస్తాన్‌కు ఆయుధాలు, సాధన సంపత్తి సహాయం చేయడం విచారకరమని సభ్యులు అభిప్రాయం వెల్లడించారు.

బంగ్లాదేశ్ వెంటనే గుర్తించాలని ఈ తీర్మానంలో కోరారు.

ఈ నాడు జరిగిన చర్చలో శ్రీయుతులు జి. నాగభూషణం, జి. రామదేవరెడ్డి, కె. రోశయ్య, అచ్యుతరామరాజు, శ్రీమతి కనకరత్నమ్మ శ్రీయుతులు అక్కల కోటయ్య, మన్నవ గిరిధరరావు, పి. భుజంగరావు ప్రభృతులు పాల్గొన్నారు.

## వస్త్రాల ఎగుమతికి ప్రత్యేక వాణిజ్య సంస్థ

### కేంద్ర ప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 31— విదేశాలలో వస్త్రాల విక్రయానికి ప్రత్యేక సంస్థను నెలకొల్పే ప్రతిపాదన వున్నట్లు తెలుస్తున్నది. వస్త్రాల ఎగుమతి ద్వారా సుమారు 110 కోట్లు విదేశీ ద్రవ్యం లభిస్తున్నది.

## ప్రధాని ఇందిర జమ్మూ పర్యటన

జమ్మూ, ఆగస్టు 31—ప్రధాని శ్రీమతి ఇందిర సెప్టెంబర్ అరవ తేదీనుంచి రెండు రోజులపాటు జమ్మూ ప్రాంతంలో పర్యటన జరపనున్నారు.

శ్రీమతి గాంధి వచ్చే సోమవారంప్రత్యేక విమానంలో ఉద్దంపూరు చేరతారు.

## బర్మాలో పడవ ప్రమాదం : 12 మంది దుర్మరణం

రంగూన్, ఆగస్టు 31— ఇక్కడకు 640 కిలోమీటర్ల దూరంలోని మెర్గు సమీపంలో తుపానులో చిక్కుకొని ఒక పడవ మునిగిన దుస్సంఘటనలో 12 మంది మరణించారు.

ఆ పడవలో 28 మంది ప్రయాణికులున్నారు.

## పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు అధికారం

### కేంద్రానికి ఇవ్వడానికి మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

బొంబాయి, ఆగస్టు 31— పట్టణ ఆస్తులపై పరిమితి విధించేందుకు చట్టంచేసే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడానికి మహారాష్ట్ర ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

క్యాబినెట్ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ వి పి. నాయక్ నేడు ఈ విషయాన్ని ప్రకటించారు. సెప్టెంబరు అరవ తేదీ నుంచి ప్రారంభమయ్యే లెజిస్లేచర్ సమావేశంలో ఈ మేరకు ఒక తీర్మానం ప్రతిపాదిస్తామని ఆయన చెప్పారు.

## "పత్రికలపై ప్రభుత్వం పెత్తనం పనికిరాదు"

### జనసంఘ్ అధ్యక్షుని వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 31— పత్రికలను, వ్యాపారాన్ని మిళితంచేయడం మంచిది కాదని జనసంఘం అధ్యక్షుడు శ్రీ బాజ్‌పాయ్ వ్యాఖ్యానించాడు.

పత్రికల యాజమాన్యాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా వికేంద్రీకరణ జరపడం మంచిదే కాని, ప్రభుత్వపరం చేయడం పరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.

పత్రికల గుత్తాధిపత్యాన్ని చెదరగొట్టడానికి ఉద్దేశించిన బిల్లుగురించి వ్యాఖ్యానిస్తూ, ప్రభుత్వం పంపిణీచేసిన బిల్లు పత్రికల యాజమాన్యం వికేంద్రీకరణకు బదులు, పత్రికల యాజమాన్యం ప్రభుత్వం చేతిలో ఒకే చెళ్ళదానికే తోడ్పడుతుందని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రజాస్వామ్య విరుద్ధమైన ఇట్టి చర్యకు ఎలా ప్రయత్నిండగలదని ఆయన ప్రశ్నించారు.

# విజయవాడ మునిసిపల్ సమావేశంలో అల్లరి

## విద్యార్థులు కౌన్సిల్‌హాలులో ప్రవేశించి ప్రదర్శనలు జరపడంతో అర్ధంతరంగావాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఆగస్టు 31—

మునిసిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా కొంత మంది విద్యార్థులు లోనికి ప్రవేశించి ప్రదర్శనలు జరపడంతో సమావేశాన్ని సెప్టెంబర్ రెండవ తేదీకి వాయిదా వేసినట్టు చైర్మన్ డాక్టర్ గద్దె కృష్ణచంద్రరావు ప్రకటించారు.

155 అంశాలకల ఎజెండాను చర్చించి ఆమోదించడానికి నేటి మధ్యాహ్నం మూడు గంటలకు విజయవాడ పురపాలక సంఘ సమావేశం ఏర్పాటు చేయబడినది.

సుమారు అరగంటపేపు కౌన్సిలర్స్ తమ తమ వార్డులలో నిత్యం ప్రజలు అనుభవిస్తున్న ఇబ్బందులను తెలియచేసి, వాటికి తగు సమాధానాలు ఇవ్వవలసినదిగా చైర్మన్‌ను కోరారు.

సమావేశం జరుగుతుండగా సుమారు రెండు వందలమంది కృష్ణలంక హైస్కూలుకు చెందిన బాలబాలికలు "చైర్మన్ డౌన్ డౌన్" అని నినాదాలు చేస్తూ కౌన్సిల్ హాలులోకి ప్రవేశించి అక్కడ బైఠాయించారు.

అందుపై కొంతమంది కౌన్సిలర్స్ ఎందుకు ఈ అలజడి అని విద్యార్థులను ప్రశ్నించగా, తమ హైస్కూలు భవనాలలో వాన కురుస్తున్నదని, వాటిని మరమ్మతు చేయించమని చెప్పడానికి ఈ ప్రదర్శన ఎర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

కృష్ణలంక హైస్కూలు భవనాల మరమ్మతులకుగాను 2,400 రూపాయలు మంజూరు చేశామని, కొన్నిపాకల మరమ్మతులను పూర్తి చేయడం జరిగిందని, స్కూలు పనిచేసే సమయంలో విద్యార్థులను బయటకు తీసుకువచ్చి అలజడి చేయించడం మంచి పంథాదాయం కాదని చైర్మన్ హెచ్చరించారు.

ఇంతలో పోలీసులు కౌన్సిల్ హాలులోకి రావడానికి ప్రయత్నించగా ప్రతిపక్షానికి సంబంధించిన నలుగురు కౌన్సిలర్లు గట్టిగా అభ్యంతరం చెప్పడంతో కొంత సేపటికి జరిగింది.

వర్షం కురిసే సమయంలో కౌన్సిల్ మీటింగు జరిగితే కృష్ణలంక హైస్కూలు పనిచేసే సమయంలో విద్యార్థులను కౌన్సిల్ మీటింగుకు సంపడం పరిపాటి అయిందని, అందుకుగాను తగు చర్య గైకొనాలని కృష్ణలంక కౌన్సిలర్ శ్రీ నూతలపాటి రంగారావు మరికొందరు కౌన్సిల్సు చైర్మన్‌ను, కార్యదర్శిని కోరారు.

స్కూలులో వర్షం కురుస్తున్నదనే కారణంతో విద్యార్థులు సుమారు ఒక మైలు దూరంపాటు నేడు తడుస్తూ కౌన్సిల్ హాలుకు వచ్చారు. కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా కృష్ణలంక విద్యార్థులు రావడం ఇది మూడవసారి.

## "బెంగాల్‌లో "బంద్"లకు స్వస్తిచెప్పాలి"

### శ్రీమతి గాంధి విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 31- పశ్చిమ బెంగాల్‌లో "బంద్"లకు స్వస్తిచెప్పాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విజ్ఞప్తిచేశారు.

పశ్చిమ బెంగాల్‌లో పరిశ్రమల విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గైకొనవలసిన చర్యలు గురించి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, "బంద్"లను ఆపకుండా లఘు పరిశ్రమల రంగంలో కూడా విస్తరణ సాధ్యం కాదని అమె అన్నారు.

ఉత్తర బెంగాల్‌లో వరద దెబ్బతిన్న ప్రాంతాలను విమానం నుంచి సందర్శించిన అనంతరం ఇక్కడికు వచ్చిన ప్రధాని, రాష్ట్రంలో వరదల పరిస్థితి మిక్కిలి విషమంగా వున్నదని అన్నారు.

## ప్రధాని లేఖకు చౌ-ఎన్-లైనుంచి జవాబు లేదట

న్యూఢిల్లీ, అగస్టు 31—ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కడచిన నెలలో పంపిన లేఖకు చైనా ప్రధాని చౌ ఎన్-లై ఇంకా సమాధానం ఇవ్వలేదని అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

చైనాలోని ఇండియా చార్జిడి అఫైర్స్ శ్రీ బి పి. మిశ్రా ప్రధాని శ్రీమతి గాంధి లేఖకు చౌ ఎన్-లై నుంచి సమాధానం తెచ్చారన్న వదంతులను అధికార వర్గాలవారు ఖండించారు.

మామూలుగా ప్రతి సంవత్సరం జరిగే సంప్రతింపుల కోసం శ్రీ మిశ్రా ఢిల్లీ వచ్చారని అన్నారు.

బంగ్లాదేశ్‌పై ఇండియా వైఖరిని వివరిస్తూ శ్రీమతి గాంధి చౌ ఎన్-లైకి లేఖ వ్రాసివున్నారు.

## జీవితభీమా సంస్థ వ్యాపారంలో ప్రగతి

బొంబాయి, ఆగస్టు 31— జీవితభీమా సంస్థ కొత్త వ్యాపారాన్ని 1970-71 సంవత్సరంలో 25.8 శాతం పెంచడం ద్వారా పెద్ద విజయం సాధించింది. ఈ పెరుగుదల శాతం ఇదివరకు ఎన్నడూలేనంత హెచ్చు స్థాయిలో వున్నది.

సంస్థ బోర్డు సమావేశంలో సంస్థ లెక్కలపై ప్రకటనచేస్తూ, కడచిన సంవత్సరం సాధించిన ప్రగతి విశిష్టమైనదని చెయిర్మన్ శ్రీ టి. ఎ పాయ్ చెప్పారు.

1970-71 సంవత్సరంలో భీమా సంస్థ కొత్త వాణిజ్యం 1003.08 కోట్లు అయింది. 1969-70 సంవత్సరంలో ఈ మొత్తం 1036 కోట్లు మాత్రమే.

# మద్రాస్-విజయవాడ రైలుమార్గం విద్యుదీకరణ

## 1972-73 లో పని ప్రారంభిస్తారని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ వెలడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 31—

మద్రాస్-విజయవాడ రైల్వే మార్గం విద్యుదీకరణ కార్యక్రమాన్ని 1972-73 సంవత్సరం పనుల జాబితాలో చేర్చారని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ థామస్ లీ చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే మండలం, రైల్వే విభాగాదారులసంప్రతింపుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఈ పథకానికి మొత్తం 55 కోట్లు వ్యయమవుతుందని ఆయన చెప్పారు.

హుబ్లీ ధార్వార్ మధ్య కొత్తరైలు మార్గానికి ప్రాథమిక ఇంజనీరింగ్, ట్రాఫిక్ సర్వేకి మంజూరుచేశారని, ఈ పని వర్షాకాలం అయిపోగానే ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు.

1972-73 ప్రాథమిక పనుల కార్యక్రమంలో హైదరాబాద్‌లో హైదరాబాద్ ఖైరతాబాద్, సికింద్రాబాద్ మధ్య స్టేషన్ సౌకర్యాలు, ట్రాఫిక్ సౌకర్యాలు కల్పించే మొదటి దశ కార్యక్రమాన్ని కూడా చేర్చారని ఆయన చెప్పారు.

కొత్త టైమ్‌టేబుల్‌లోని విశేషాలను గురించి వివరిస్తూ ఎక్కువ స్లీపర్ కోచ్‌లతో న్యూఢిల్లీ, మద్రాస్ మధ్య కొత్త జనతా ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ రైలు 15 రోజులకు ఒకసారి వుంటుందని ఆయన చెప్పారు. కొల్హాపూర్, నాగపూర్ మధ్య మహారాష్ట్రి ఎక్స్‌ప్రెస్ నడుపుతారని ఆయన వెల్లడించారు.

గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు మొత్తం 14 రైళ్ళ వేగం పెంచుతారని ఆయన చెప్పారు.

## కేంద్రం సహాయానికి రాష్ట్రాల అభ్యర్థన

### వరదలు, దుర్భిక్ష పరిస్థితుల నివారణ చర్యలకోసం

న్యూఢిల్లీ, ఆగస్టు 31— వరద బీభత్సానికి గురి అయిన రాష్ట్రాల నుంచి దుర్భిక్ష పీడిత రాష్ట్రాల నుంచి సహాయం కోసం కేంద్ర ప్రభుత్వానికి పెక్కు అభ్యర్థనలు వచ్చినవి.

ఇదివరకు ఎన్నడు లేనంతగా కేంద్రం బృందాలు వివిధ రాష్ట్రాలలో పర్యటిస్తున్నాయి.

గుజరాత్‌లో పర్యటించిన బృందం సిఫారసులను కేంద్ర ఆర్థిక శాఖ అంగీకరించింది.

## మేఘాలయలో ఇరువురు భారతీయులు హత్య

### సరిహద్దుదాటి వచ్చిన పాక్ సైనికుల ఘాతుకచర్య

షిల్లాంగ్, ఆగస్టు 31— ముగురు పాకిస్తాన్ సైనికులు, ఏడుగురు రక్షకాపళ్లు కలిసి లేకపాటి మరుతుపాకులతో, రైఫిల్స్‌తో మేఘాలయలోని గారోహిల్స్ జిల్లా లక్షిపూరి గ్రామంవద్ద సరిహద్దు అక్రమంగా దాటి ఇరువురు భారతీయులను కాల్చి చంపారు. ఇరువురు శరీరాలను గాయపరిచారు.

వీరు గ్రామంలో కొన్ని ఇళ్ళను దోచారని అధికారవర్గాలవారు చెప్పారు.

గారోహిల్స్ జిలాలో గత 15 రోజులుగా పాకిస్తాన్ సైన్యం సరిహద్దుదాటి ఇండియా భూభాగంలో అక్రమంగా ప్రవేశించిందని వీరు చెప్పారు.

## పౌన్నూరు మునిసిపాలిటీ టెండరు ప్రకటన

తి.18-9-'71వ తేదీ సాయంత్రం 4.00 గంటలవరకు పౌన్నూరు మునిసిపల్ ఆఫీసులో పదరు మునిసిపల్ కమీషనర్ చేగాని. వారి అనుమతిదారుచేగాని దిగువ పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడి, అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున విప్పబడును. టెండరు షెడ్యూలుకు తి. 16-9-71 లోపల రు. 1-02 లు పౌన్నూరు మునిసిపల్ ట్రెజరీ చెల్లించి దరఖాస్తుద్వారా పొందవచ్చును. టెండరుఫారాలు అంతకంటే వేసి అక్షరములో కూడ వ్రాయవలయును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలిసికొనవచ్చును. ధరావతు చెల్లించిన రశీదు టెండరుతోపాటు దాఖలుచేయవలయును.

| వ.నెం. | పనివివరము | ఎస్టిమేటు మొత్తం | చెల్లింపవలసిన ధరావతు | అదనముగా చెల్లింపవలసిన ధరావతు |
|---|---|---|---|---|
| | | రూ. | రూ. | రూ. |
| 1. | బాపట్ల-రేపల్లె-గుంటూరు రోడ్డు జంక్షనులో ట్రాఫిక్ బ్యారికేడు నిర్మించుట. | 22,100/- | 553/- | 552/- |
| 2. | రెండు చెత్తలోడు బండ్లు సప్లయి చేయుట. | L. S. | 50/- | 50/- |

(సం) వి. వి. కృష్ణయ్య
కమిషనర్
పౌన్నూరు మునిసిపాలిటీ
పౌన్నూరు.

## హిందూస్తాన్ కాపర్ లిమిటెడ్

### అగ్నిగుండాల కాపర్ లెడ్ ప్రాజెక్టు, వినుకొండ

# టెండర్ నోటీసు

దిగువ తెలియపర్చబడిన వాటికి కొటేషన్లు 13-9-1971 తేది వరకు తీసుకోబడును.

| పని వివరము | పనియొక్క విలువ | టన్ను ఒకటికి తెలియపర్చవలసిన రేటు | టెండరుతో పాటుపెడ్యూలు ద్వారాచెల్లింపవలసిన డిపాజిట్ |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| రైల్వే స్టేషనువద్ద మెటీరియల్ లోడింగ్ లేదా అన్‌లోడింగ్ | 1000 టన్నులు 31-3-72 వరకు | టన్ను ఒకటికి (పరిమితి కాలంలో చేయకుండ సప్లయి చేయని కారణంగా డెమరేజి చెల్లింపవలసివచ్చినట్లయితే కంట్రాక్టరే భరించవలయును) | రు. 200/- |
| 2. మైన్ సైట్‌వద్ద మరియు ఇతర ప్రదేశములలో మెటీరియల్ లోడింగ్ లేదా అన్‌లోడింగ్ | —డిటో— | —డిటో— | 200/- |
| 3. మైన్ నుంచి సెకనల్ మెటలర్జికల్ లబరేటరీ జంషెడ్‌పూర్‌కు 100 టన్నులు ఓర్ లోడింగ్ మరియు అన్‌లోడింగ్‌లతోసహా ట్రాన్స్‌పోర్టు చేయుట (మైన్ సైట్ నుంచి జంషెడ్‌పూరువరకు దూరం 1300 కిలోమీటర్లు) | 100 టన్నులు | లంప్‌సమ్ | 500/- |
| 4. బండలమొట్టు ఎడిట్-2 నుంచి ప్లాంట్ సైటుకు లోడింగ్ మరియు అన్‌లోడింగ్‌లతో సహా ఓర్ ట్రాన్స్‌పోర్టు చేయుట (దూరము సుమారు 1 కిలోమీటరు) | 31-3-72 వరకు రోజుకు 20నుంచి 50టన్నులవరకు | టన్ను ఒకటికి | 500/- |
| 5. బోళ్ళవల్లి యస్. యస్. కెనాల్ డిస్‌కటి నుంచి బండ్లమొట్టు మైన్‌వరకు అర్త్‌పైపు మౌంట్ చేయబడిన వాటర్ టాంకులలో వాటర్ సప్లయిచేయుట (ఒకడీపెంపు ఎర్పాటు చేయబడును. పంపుయొక్క రన్నింగ్ మరియు మెయింటినెన్సు కంట్రాక్టర్ల బాధ్యత అయి వున్నది) | 31-3-72 వరకు రోజుకు 5 000 గాలన్లు వరకు | ఒక కిలోమీటరు దూరమునకు 1000 గాలన్లు చొప్పున | 500/- |
| 6. లోడింగ్ మరియు అన్‌లోడింగ్ మరియు స్టాకింగ్‌తో సహా జనరల్ ట్రాన్స్‌పోర్టు (హౌల్ కొరకు ప్రత్యేకముగా పర్ 20 కి. మీటర్లు, 20-50 కి. మీటర్లు, 50-100 కి. మీటర్లు మరియు అపైన 100 కి. మీటర్లు | — | టన్ను ఒకటికి | 500/- |

పూర్తి సమాచారముగల నిబంధనలు మరియు వరతులకు రు. 2/-లు చెల్లించి సీనియర్ అకౌంటెంట్, అగ్నిగుండాల కాపర్ లెడ్ ప్రాజెక్టు, వినుకొండ వారినుండి పొందవచ్చును.

(బి. ఎం. భట్)
డిప్యూటీ జనరల్ మేనేజర్.

# గందరగోళం మధ్య ముగిసిన విశాఖ మున్సిపల్ మీటింగ్

## చర్చలకు ప్రతిపక్షం అడ్డు తగులుతున్నట్టు అధికార పక్షం సభ్యుని విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్టణం, సెప్టెంబర్ 1—

మునిసిపల్ కౌన్సిల్ సమావేశం కార్యకలాపాలు సక్రమంగా కొనసాగకుండా కొందరు సభ్యులు ప్రతిసారీ అడ్డు తగలడమేకాక కౌన్సిలర్లు; మునిసిపల్ అధికారుల విలువై నికాలాన్ని కూడా వృథాచేస్తున్నారని పేర్కొంటూ ఈ తలనొప్పి బాధను భరించేకన్నా కౌన్సిల్‌ను రద్దుచేయమని కోరడం మంచిది అని కౌన్సిల్ అధికార పార్టీకి చెందిన సీనియర్ సభ్యుడు శ్రీ జె. ఎల్లాజిరావు సూచించారు.

నిన్న సాయంత్రం జరిగిన విశాఖపట్నం మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో గందరగోళ పరిస్థితి ఏర్పడే సమయంలో శ్రీ ఎల్లాజీరావు చేసిన ఈ రిమార్కుల్ని సమావేశంలోని పెక్కుమంది సభ్యులు పరిగణించలేదు. ప్రతిపక్షానికి చెందిన సభ్యులు ఎజెండాపై మునిసిపల్ చైర్మన్ వంతకం పెట్టకముందే అధ్యాయంలోని తెలుపుతూ పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకురావడంతో సమావేశంలో గందరగోళం బయలుదేరింది. ఈ సమయంలో శ్రీ ఎల్లాజిరావు ఈ సూచన చేశారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన వైస్ చైర్మన్ శ్రీ ఎస్. అల్వార్‌దాస్ ప్రతి ఎత్తి సభ్యులు తెలిపిన అక్షేపణలను తొలి పుచ్చుతూ ఎజెండాపై మునిసిపల్ చైర్మన్ వంతకం పెట్టకపోవడం సమర్థిస్తూ అది సక్రమమైన చర్య అని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఇంకా పాయింటు ప్రస్తావించగా వాటిని చైర్మన్ విని చాలా పాయింటుకు అనుమతి ఇవ్వడం జరిగిందని అయిన చెప్పి ఇక ఎజెండాలోని అంశాలను ఎత్తిచిద్దామని అన్నారు.

అయితే ప్రతిపక్షానికి చెందిన ఒక సభ్యుడు హైస్కూలు పరిస్థితి అధ్వాన్నంగా వున్నదని చెప్పి దానిని గురించి వెంటనే చర్చించవలసిన అవసరం వున్నదని అన్నారు. ఎజెండాలో పేర్కొన్న అంశాలను మాత్రమే సమావేశ సభ్యులు ఎత్తిచించాలని సమావేశ అధ్యక్షుడు వైస్ చైర్మన్ చెప్పారు.

ఎజెండాలో అంశాలను గురించి చర్చించడానికి ప్రతిపక్షానికి చెందిన ఇద్దరు సభ్యులు అడ్డుతగులగా వారిని సమావేశంనుంచి బయటకు వెళ్ళవలసిందని సమావేశం అధ్యక్షుడు, వైస్ చైర్మన్ శ్రీ అల్వార్‌దాస్ కోరారు. దానికి వారు అంగీకరించలేదు. ఆ ఇద్దరు కొట్లల్లును ఎక్కిపోలీ చేయవలసిందని ఆయన మునిసిపల్ కమీషనర్‌ను కోరారు. కాని ఆ పని చేయలేనని కమీషనర్ జవాబు చెప్పారు. మునిసిపల్ కౌన్సిల్ సమావేశం అధ్యక్షుడు సమావేశాన్ని వాయిదా వేశారు.

# రాష్ట్రపతి శ్రీ గిరికి జయప్రకాష్ లేఖ

## పట్నాయక్‌కు క్షమాభిక్ష ప్రసాదించవలసిందని

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుణపూరి, సెప్టెంబరు 1— ప్రధాని శ్రీమతి ఇందిర, శ్రీ జయప్రకాష్ నారాయణ్, శ్రీ రామనాథరెడ్డి, పార్లమెంటు సభ్యులను కలుసుకొన్న తరువాత నక్సలైట్ నాయకుడు శ్రీ నాగభూషణ పట్నాయక్ తండ్రి శ్రీ రామమూర్తి పట్నాయక్ విన్న ఢిల్లీ నుంచి తిరిగి వచ్చారు.

రాష్ట్రపతి శ్రీ గిరికి శ్రీ జయప్రకాష్ నారాయణ్ వ్రాసిన లేఖ కాపీ తీసుకొని వచ్చినట్టు అయిన చెప్పారు.

"డియర్ మిస్టర్ ప్రెసిడెంట్: శ్రీ నాగభూషణం పట్నాయక్‌కు విధించిన మరణ దండనను తగ్గించ వలసిందిగా కోరుతూ ఆయన తల్లిదండ్రులు శ్రీ రామమూర్తి పట్నాయక్ శ్రీమతి రాజ్యలక్ష్మి దేవి పెట్టుకొన్న దరఖాస్తును మీకు సమర్పించుతున్నాను.

"శ్రీ నాగభూషణం ఎటువంటి నేరం చేసినా అదిమాత్రం నీచమైన పంతంతో మాత్రం చేయలేదు. విప్లవతత్వంతో మాత్రమే ఆయన ఉద్రేకితుడైనాడు.

"ఆయన సిద్ధాంతాన్ని నేను హృదయపూర్వకంగా తిరస్కరిస్తున్నాను. అయితే ఆయనకు యావజ్జీవ శిక్ష పడిందుమేన్యాయమని భావిస్తాను. అందువల్లనే మీ అధికారం పరిధిలోగల క్షమాభిక్ష ప్రసాదించే అవకాశాన్ని వినియోగించి ఈ యువ ప్రాణాలను కాపాడవలసిందని కోరుతున్నాను" అని శ్రీ జయప్రకాష్ తన లేఖలో రాష్ట్రపతికి వ్రాశారు.

# స్కూల్ విద్యార్థులకు తరగతి పరీక్షలు

## తరచు జరపాలని హెడ్మాష్టర్లకు కర్నూలు జిల్లా విద్యాధికారి విజ్ఞప్తి

కర్నూలు, సెప్టెంబరు 1— మొన్న ఇక్కడ జరిపిన సమావేశం హాలులో జరిగిన కర్నూలు జిల్లా ప్రధానోపాధ్యాయుల మహాసభలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ నాగభూషణరావు ప్రసంగిస్తూ స్కూళ్ళలో విద్యార్థుల డిటెన్షన్ రద్దు చేసిన తర్వాత తలెత్తిన సమస్యలను ప్రస్తావించి వాటిని పరిష్కరించడానికి కొన్ని మార్గదర్శకాలు చేశారు.

పాఠశాలలో చదివే విద్యార్థులు చదువు సంధ్యలపట్ల చూపే శ్రద్ధాసక్తులను, వారి శక్తిసామర్థ్యాలను, వారి అభివృద్ధిని గమనించడానికి వారం వారం తరగతి పరీక్షలు నిర్వహించాలని, ప్రతి నెలా నెలవారీ పరీక్షలు ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు. స్కూళ్ళలో విద్యార్థులు సాధించిన అభివృద్ధిని పేర్కొంటూ వారి తలిదండ్రులకు ప్రోగ్రెస్ కార్డులు అందచేయాలని ఆయన చెప్పారు.

చదువులో వెనుకబడే విద్యార్థులుకూడా తమ విద్యా వ్యాసంగాలను చురుకుగా కొనసాగించుకోవడానికి వీలుగా వారికి తగిన శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతాయని జిల్లా విద్యాధికారి శ్రీ నాగభూషణరావు తెలిపారు.

## క్రికెట్ క్రీడాకారులకు అభినందనలు

ఆత్మకూరు సమితి అధ్యక్షుడు జి. నాగలక్ష్మీరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు ఇటీవల జరిగిన క్రికెట్ పోటీలలో విజయాన్ని సాధించిన భారత క్రికెట్ క్రీడాకారుల జట్టుకు అభినందనలు తెలిపారు.

సమావేశంలో జిల్లా విద్యాధికారి ప్రసంగిస్తూ జిల్లాలోని వివిధ హైస్కూళ్ళలోని విద్యార్థులలో క్రీడలు అలవడ్డి క్రీడాసక్తులు పెంపొందింపజేయడానికి తరగతులు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. క్రీడాస్థలం అందుబాటులోవున్న ప్రతి పాఠశాలకు వివిధ క్రీడా వస్తువులను సరఫరా అయ్యేటట్టు చూస్తానని అన్నారు.

## ఆరేపల్లి పంచాయతీ ఎన్నికలు

రేపల్లె, సెప్టెంబరు1— ఆరేపల్లి పంచాయతీకి మొన్న ఎన్నికలుజరిగాయి. శ్రీ మత్తి నరసింహారావు సర్పంచ్‌గా. శ్రీ బడే రామస్వామి ఉపసర్పంచ్‌గా ఎన్నికయారు.

# విశాఖపట్నంలో 35 చౌక డిపోలు

## ప్రారంభిస్తున్నట్టు కలెక్టరు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబర్ 1— విశాఖపట్నంలోని సూపర్ బజార్‌తో పాటు 35 చౌక డిపోలను ప్రారంభించడం జరుగుతుందని విశాఖజిల్లాలో 150 చౌక దుకాణాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. అవంటి నిన్న ఇక్కడి విలేకరులకు తెలియచేశారు. విశాఖపట్నంలోను, జిల్లాలోను ఏర్పాటయ్యే చౌక దుకాణాలలో రూపాయికి కిలో వంతున బియ్యం అమ్మడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లాలోని మునిసిపల్ ప్రాంతాలలోను, గ్రామాలలోను చౌక డిపోలను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.

పేదవారాంవారు ముఖ్యంగా రిక్షా డ్రైవర్లు మొదలైనవారు నివసించే ప్రాంతాలలో ఎక్కువయ్యే చౌక డిపోలకు 40 క్వింటాళ్ల బియ్యం విక్రయాలను రైల్వే వుద్యోగుల కోసం 10 టన్నులు, పోలీస్ సర్వీసులో వుండే వుద్యోగుల కోసం 20 టన్నులు, గిరిజనులకోసం వందటన్నుల మేరకు బియ్యం విక్రయాలు కేటాయించినట్టు కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. అవంటి తెలిపారు.

తక్కువ ఆదాయ వరులైన ఉద్యోగులు కోఆపరేటివ్ స్టోర్స్‌లను ఏర్పాటు చేసుకొంటే ఆ స్టోర్సులకుకూడా బియ్యం విక్రయాలు ఇవ్వడం జరుగుతుందని అయిన చెప్పారు. ఇక్కడి సూపర్ బజారులో కూడా నిన్నటి నుంచి చౌక దరకు బియ్యం అమ్ముతున్నట్టు తెలిపారు. రూపాయి 25 పైసలకు కిలో వంతున అమ్మే సన్నరకం బియ్యం విక్రయాలను జరిపుచేసి ప్రతివ్యక్తికి ఒకేసారి 10 కిలోల చౌక డిపోలలో కొనుక్కోడానికి వీలుకల్పించడం జరిగిందని ఆయన చెప్పారు.

జిల్లాలోని అనావృష్టి పరిస్థితులను జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎస్. అవంటి ప్రస్తావించి అగ్రహారాలలో మంచి వర్షాలు పడ్డాయని పొలాలలో వరినాట్లు వేయడం జరుగుచున్నదని దుర్భిక్ష ప్రాంతాలలో కరవు పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకొంటున్నామని ఈ సంవత్సరంలో ఆగస్టు కాదులో సంప్రతింపులు జరుపుతున్నామని అన్నారు.

జిల్లాలో సహాయ కార్యక్రమాలు ప్రారంభించడానికి ప్రభుత్వం ఇంతవరకు ఆరు లక్షల రూపాయల మొత్తాన్ని ఈజిల్లాకు మంజూరు చేసిందని ఈ మొత్తంలో మూడు లక్షల రూపాయలను సహాయ కార్యక్రమాలకు, రెండు లక్షల రూపాయలను అనావృష్టి ప్రాంతాలలోని రైతులకు తక్కువ వడ్డీకి అప్పులు ఇవ్వడానికి, లక్ష రూపాయలను మంచినీటి బావుల్ తవ్వడానికి తీయించి వాటిని లోతుగా త్రవ్వడానికి కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు. సహాయక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని వీటిని పర్యవేక్షణంగాకొనసాగించడానికి అందరికీ తక్కువ అప్పులు ఇవ్వడానికి వీలుగా మరో 10 లక్షల రూపాయలు ఇస్తానని ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

విశాఖ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో దిగువ చింతపల్లి ప్రాంతం మినహా మిగతా అంతటా మంచి వర్షాలు ఎడతెరిపి అయిన పేర్కొన్నారు.

ఏజెన్సీ ప్రాంతానికి చెందిన గిరిజన సమితులు ప్రాంతాలలో కాఫీతోటలు పెంచవలసిందని సమితుల అధ్యక్షులను కోరామని అన్నారు. విశాఖపట్నం తీర రోడ్డు అభివృద్ధికి జరుగుతున్న కృషిని వివరించారు.

నెల్లూరు జిల్లాలోని కొత్తూరు గ్రామంలో నిర్మించిన పాఠశాల భవనానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. ఎస్. వీర రాఘవన్ ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

# విశాఖనుంచి వాణిజ్యం అభివృద్ధికి ఇతోధిక కృషి

## గుంటూరు, కృష్ణా, కర్నూలు జిల్లా అధికారులతో సంప్రతిస్తున్నట్టు పోర్ట్‌ట్రస్ట్ చైర్మన్ వెలడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్టణం, సెప్టెంబర్ 1—

విశాఖపట్టణం రేవునుంచి వాణిజ్యం అభివృద్ధికి పెక్కు చర్యలు గైకొంటున్నట్టు పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ హెచ్. సాంబమూర్తి నిన్న విలేకరులతో అన్నారు.

దేశంలోని ఓడ రేవులనుంచి జరుగుతున్న వాణిజ్యం మొత్తంమీద మందగించింది. అయితే జపాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేస్తున్నట్టు చెప్పారు.

1969-70 వరకు పొగాకు ఎగుమతులలో పెరుగుదల కానవచ్చింది. ఆ సంవత్సరంలో 8,123 టన్నుల పొగాకును ఎగుమతిచేసినట్టు అయితే 1970-71 వచ్చేసరికి 790 టన్నులు తగ్గిపోయింది. అయిల్ కేక్స్ ఎగుమతి కూడా 1968-69 లో పడిపోగా 1969-70లో పెరిగిందని, అయితే 1970-71 వచ్చేసరికి తగిపోయిందని చైర్మన్ వివరించారు.

1969-70 లో తవుడు ఎగుమతులు 30,567 టన్నులనుంచి 1970-71 నాటికి 27,183టన్నులకు పడిపోయిందని శ్రీ సాంబమూర్తి ప్రకటిస్తారు.

అయితే, కొన్ని రకాల సరకుల ఎగుమతిలో మాత్రం పెరుగుదల కానవచ్చిందని అన్నారు.

విశాఖ ఓడరేవుకు రోజూ 150 వ్యాగన్లు కావాలని, అయితే రైల్వే శాఖ 40-50 మాత్రమే సప్లయి చేస్తున్నదని, దీనివల్ల అమాంరోజుకు 200 వ్యాగన్ సరకు లోడింగ్ జరుపగలమని, అంతేకాక దిగుమతులను స్వీకరించగలమని పోర్టు ట్రస్టు చైర్మన్ పేర్కొన్నారు.

ఓడల వ్యాపారం ఏజెంట్స్‌తోపాటు తాను ఇటీవల గుంటూరు వెళ్ళి అక్కడి వ్యాపారస్థులు, ఇతర వ్యాపార ఏజెంట్లను కలుసుకొని విశాఖపట్టణంరేవుకుగల సౌకర్యాలను వివరించి చెప్పినట్టు తెలియజేశారు.

తవుడు, ఆయిల్ కేక్స్ మున్నగువాటిని ఎగుమతి చేయడానికి విశాఖపట్టణంరేవుకుగల సౌకర్యాలను వివరిస్తూ గుంటూరు, కృష్ణా, కర్నూలు జిల్లాల కలెక్టర్లకు లేఖలు వ్రాసినట్టు ఆయన చెప్పారు.

రేవు అధికార బృందం బందరు వెళ్ళి ప్రభుత్వాధికారులతో చర్చలు జరిపినట్టు తెలియజేశారు.

వ్యాగన్లు ఇతోధికంగా సప్లయి చేయవలసిందని రైల్వే అధికారులను ఎడతెరిపి కోరుతున్నట్టు కూడా తెలియజేశారు.

విశాఖపట్టణం రేవు పోటీ ధరలను ఇవ్వజూపుతున్నదని, కడిచిన 20 సంవత్సరాల నుంచి జనరల్ ఎగుమతుల విషయంలో వ్యాగన్లను పెంచడం జరుగలేదని. అంతేకాకుండా దేశంలోని ఏ ఇతర ఓడరేవులలోను లేని ఇతోధిక సౌకర్యాలు కల్పిస్తున్నట్టు కూడా శ్రీ సాంబమూర్తి ప్రకటించారు.

సరకులను దించివేసిన తరువాత యజమానులు వస్తువులకు తీసుకొనిపోయేలోగా వాటిని దాచడానికి షెడ్డులు కూడా విశాఖ రేవుకు కలవని, ఒక విశాఖపట్టణం రేవు వద్దనే పెద్ద ఎత్తున దెమరేజి ఛార్జీలు పడకుండా సమిపాయాలు కలవని అన్నారు

ఏ సౌకర్యం కావలసినా వాణిజ్య సంస్థలలో ఉన్నదనడానికి పోర్టుట్రస్టు సిద్ధంగా వున్నదని ఆయన విదితం చేశారు.

కడచిన సంవత్సరం 40 లక్షల టన్నుల ఇనుప ఖనిజం ఎగుమతి చేసినట్టు, ఈ సంవత్సరం 57 లక్షల టన్నుల మేరకు లక్ష్యం కలదని, ఇంతవరకు లక్ష్యంలో 31 శాతం మేరకు ఎగుమతులు జరిగినాయని. అయితే బ్రైలిల్లా గనులవద్ద ఉత్పత్తి తిన్నగా లేనందువల్ల ఎగుమతి లక్ష్యం నాగిందడం సాధ్యంకాకపోవచ్చునని పోర్టు ట్రస్టు చైర్మన్ పేర్కొన్నారు.

లక్షకు మించి ఎగుమతి చేయడానికి తాము సిద్ధంగా వున్నామని ఆయన అన్నారు.

ఇన్నరి హార్బర్ అభివృద్ధికి వివిధ పథకాల కింద ప్రభుత్వం రూ. కోట్ల రూపాయలు మంజూరు చేసిందని. అయితే ఇప్పుడు చాలా అత్యవసరమైన జెట్టీ బర్త్ హద్దుదల రెండవ టర్నింగ్ బేసిన్ నిర్మాణం చాయాదాపేసినట్టు కూడా శ్రీ సాంబమూర్తి చెప్పారు.

30 లక్షల రూపాయలు విలువచేసే రెండు అధిక శక్తిగల ఉగ్గు, 400 టన్నుల శక్తిగల గ్రాబ్ డ్రెడ్జర్, 14 లక్షలు విలువచేసే ఫ్లోటింగ్ క్రేన్స్ వీటిని త్వరలో లభించనున్నట్టు ఆయన తెలియజేశారు.

47 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పాలనా వ్యవహారాల విభాగం భవనం ఈ సంవత్సరానికి సిద్ధంకాగలదని అన్నారు.

38 లక్షలతో నిర్మించిన ఫ్లటవర్ రోడు పూర్తి అయిందని, దీనిని హైవేస్ శాఖకు ఇచ్చివేసినట్టు ఆయన చెప్పారు.

82 లక్షల వ్యయంతో రైల్వే రిసైక్లింగ్ డిస్పాచ్ యార్డు నిర్మాణంలో వుందని. ఒకసారి బాలా వ్యాగన్లను పంపించడం సాధ్యపడుతుందని చైర్మన్ చెప్పారు.

## పెక్కులిలో మార్కెటింగ్ సొసైటీకి పాలకవర్గం ఎన్నిక

పెక్కులి, సెప్టెంబరు 1 — ఇటీవల శ్రీకాకుళం జిల్లా పెక్కులి శ్రీ రామకోవెల రేటిన్ మార్కెటింగ్ సొసైటీకి ఈ కింది కొత్తపాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డైరెక్టర్లు: సర్వశ్రీ కె. రాఘవాచారి, పొట్నూరి రామమూర్తి: బాదాన హరిహరరావు, బమ్మిడి లక్ష్మణం, నందిగాం చిరంజీవులు, అబ్బూరి తలమయ్య పంతులు, పొన్నాన అప్పలస్వామి.

శ్రీ కె. రాఘవాచారిని అధ్యక్షులుగా శ్రీ పొట్నూరి రామమూర్తిని ఉపాధ్యక్షులుగా శ్రీ బాదాన హరిహరరావును కోశాధికారుగా ఎన్నుకొన్నారు.

# విద్యావిధానం తీరుతెన్నులు

## హుజూరాబాద్‌లో గోష్ఠి

హుజూరాబాద్, సెప్టెంబర్ 1—ప్రస్తుతం అమలులో వున్న విద్యావిధానం, పరీక్షల రద్దుపై ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల గురించి మొన్న కరీంనగరం జిల్లా హుజూరాబాద్ జూనియర్ కళాశాల అధ్యాపకుల గోష్ఠి జరిగినది. అధ్యక్షుడు శ్రీ బి. జగన్నాథరాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీధర్ కార్యక్రమ స్వాగతం పలికారు.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ఎ. దేశముఖ్ ప్రసంగిస్తూ, నవసమాజ నిర్మాతలు, దేశ భావిపౌరులు అయిన విద్యార్థులపైననే దేశ భవిష్యత్తు ఆధారపడివున్నదని, డిగ్రీ స్థాయిలో మాతృభాషలో విద్యాబోధన, పరీక్షల రద్దువంటి చర్యలు ప్రభుత్వం విద్యావ్యవస్థకు అమలుచేసే పథకాలలో మైలురాళ్ళవంటివని అన్నారు.

తహసిల్దార్ శ్రీ వి. దయాకరరావు మాట్లాడుతూ, మన విద్యావిధానం దేశ ప్రతిష్ఠను పెంపొందించేదిగా వుండవలెనని, విద్యార్థి విద్యార్థ్యాసాంతరం తన కాళ్ళపై తాను నిలబడే వానిగా చేసే విద్యావిధానం కావలెనని అన్నారు.

ముస్లిం మేజర్సోలు మాట్లాడుతూ మంచి ప్రత్యామ్నాయమూలం లేనిపుడు పాత విధానం రద్దుచేయనవసరం లేదని, కొత్త విధానం వలన పరిణామం అధికంగా వున్నపుడే పాతవిధానం రద్దువలన పరిణామం వుంటుందని చెప్పారు.

అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ పి. సత్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ, "పరీక్షల రద్దువలన విద్యార్థికి చదువుపట్ల ఆసక్తి ఎప్పుడే అవకాశం వున్నదని, ప్రస్తుతం సాంకేతిక విద్యలో వున్నట్టు, సెకండరీ విద్యకు కూడా "సిమ్స్టర్" పరీక్ష విధానాన్ని వర్తింపచేస్తే బాగుంటుందని అన్నారు.

ఎలక్ట్రికల్ ఇంజనీరు శ్రీ నరసింహమూర్తి పరీక్షల రద్దువలన గురుశిష్యుల సంబంధం దిగజారిపోయే ప్రమాదం వున్నదని, విద్యార్థుల మనస్తత్వానికి అనుగుణంగా విద్యా విధానాన్ని ఏకీకరించి విధానాన్ని రూపొందించవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

గొల్లపల్లి సర్వశ్రీ జాన్ నరసయ్య, కాటిగారి పోతరాజు, ఎస్. నారాయణ, డి. లక్ష్మీనారాయణ మొదలయినవారు కూడా ప్రసంగించిన పిదప శ్రీ అమ్మంగి వేణుగోపాల్ వందన సమర్పణం చేశారు.

## పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం, సెప్టెంబరు 1— తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ మువ్వన రామారావు అధ్యక్షతన మొన్న జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయకమిటీలకు సభ్యులను ఎకగ్రీవంగా నియమించారు.

శ్రీ మువ్వన రామారావు అధ్యక్షతన అంతకుముందు జరిగిన పురపాలక సంఘం ప్రత్యేక సమావేశంలో అపాయింట్‌మెంట్స్ కమిటీ సభ్యులుగా శ్రీ గోరి సత్తెబాబు అనే సత్తిబాబును, కాంట్రాక్టర్లు కమిటీకి సభ్యులుగా శ్రీ బిచ్చు భీమరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మునిసిపల్ కమిషనరు శ్రీ ఎల్. వెంకటేశ్వర్లు అజెండా అంశాలను సమావేశానికి సమర్పించారు.

## శ్రీ తెన్నేటి విశ్వనాథం 77 వ జన్మదినోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబరు 1 — ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం 77 వ జన్మదినోత్సవం ఇక్కడ ఆయనవారి గృహంలో 21 వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు హిందుస్థాన్ షిప్‌యార్డు చైర్మన్ శ్రీ ఎస్. బాలకృష్ణశెట్టి అధ్యక్షతన జరుగుతుంది. ఆంధ్ర యూనివర్శిటీ వీసాన్సెలరు డాక్టరు కె. రామకృష్ణారావు సభను ప్రారంభిస్తారు. పెక్కుమంది ప్రముఖులు ఉపన్యసిస్తారు.

# రాష్ట్ర స్వతంత్ర పార్టీ నూతన కార్యవర్గం

విజయవాడ సెప్టెంబరు1— మొన్న ఇక్కడ జరిగిన స్వతంత్ర పార్టీ రాష్ట్రశాఖ సర్వసభ్య సమావేశానికి శ్రీ హరీంద్రదేవ్ అధ్యక్షత వహించి, రాష్ట్ర పార్టీ ఎన్నికలను నిర్వహించారు. రాష్ట్ర స్వతంత్ర పార్టీ నూతన కార్యవర్గానికి ఈ కింది వారు ఎన్నికయారు.

అధ్యక్షుడు శ్రీ గొతు లక్ష్మన్న, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు జె. చంద్రమౌళి, వి. రత్నసభాపతి, నిమ్మ జగన్నాథం, రాజగోపాల్ నాయుడు. ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు ఎ. వీరాచారి, ఎస్. రాజగోపాలరావు. వి. వి. విద్యాయమూర్తి, వి వి. రెడ్డి. కోశాధికారి: శ్రీ వై. జి. గౌడ్.

శ్రీయుతులు పైలా సుబ్బారావు, వి. వి. రమణ, ఎస్. సత్యనారాయణమూర్తి, హెచ్. ఆర్. శాయోజీరావు, వసుపులేటి కోటేశ్వరరావు, నాదెండ్ల వెంకటేశ్వరరావు, ఎం. లీలామోహన్. ఎ. శ్రీనివాసులు నాయుడు, పి. చెంగయ్య నాయుడు. డాక్టర్ కె. బసిరెడ్డి, పొలిశెట్టిసాగేశ్వరరావు, మడిగని దేవదత్త, వజ్జల వెంకటరెడ్డి. వి. రామమూర్తినాయుడు, గుంటూరు గోవిందరావు. కె. గణపతి, గుంటి సుబ్బరాయుడు సభ్యులుగా ఎన్నికయారు. మిగతా ముగ్గురు సభ్యులను తర్వాత ఎన్నుకొనడానికి సమావేశం నిశ్చయించింది.

పార్టీ జనరల్ కౌన్సిల్‌కు ఎన్నికైన 20 మంది సభ్యులలో శ్రీయుతులు గొతులక్ష్మన్న, వి. రత్నసభాపతి, జె. చంద్రమౌళి, సుంకర సత్యనారాయణ, వి. వి. రమణ, యల్లాపాటి వెంకట్రావు, పి. రాజగోపాల్‌నాయుడు, హెచ్. ఆర్. శాయోజీరావు, ఎస్. వీరాచారి నిమ్మ జగన్నాథం వసుపులేటి కోటేశ్వరరావు ప్రభృతులు వున్నారు.

## నెల్లూరు జిల్లా శాఖ

నెల్లూరు సెప్టెంబరు1 — మొన్న జిల్లా స్వతంత్రపార్టీ సభ్యులు పార్టీ కార్యాలయంలో సమావేశమై జిల్లాపార్టీకి కొత్తగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ మూరంరెడ్డి రమణారెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ పేరిగ రామకృష్ణయ్య శ్రీ కొమ్మినేని కొండయ్యనాయుడు. కార్యదర్శి శ్రీ వేమన వెంకటరమణరావు, సంయుక్త కార్యదర్శులు: శ్రీ గురికాల వెంకటరామయ్య శ్రీ జి. రామబ్రహ్మం. కోశాధికారి: శ్రీ ఎం. పి. కొండయ్య

కార్యనిర్వాహక సంఘం సభ్యులు: సర్వశ్రీ అవుల వెంకటరామయ్య, కాటికొండ రామమూర్తి, పేటేటి రాధయ్య. గణపతి పోలయ్యనాయుడు.

మరికొంత మందిని కొఆప్ చేసికోవడానికి అధ్యక్షులకు అధికారం ఇచ్చారు.

రాష్ట్ర కమిటీకి ఈ కింది వారిని ప్రతినిధులుగా ఎన్నుకొన్నారు. సర్వశ్రీ మూరంరెడ్డి రమణారెడ్డి, వేమన వెంకట రమణరావు. మొగిలి లీలామోహన్, దనెంకుల నరసింహం.

# హుజూరాబాద్ తాలూకాలో రోడ్లకు లక్ష మంజూరు

హుజూరాబాద్, సెప్టెంబరు1— తాలూకాలోని అనావృష్టి కారణంగా పనికల్పనకై కొత్త రోడ్ల నిర్మాణానికి కరీంనగరం జిల్లా కలెక్టరు లక్ష రూపాయలను మంజూరు చేశారు.

కమలాపూరంనుంచి కాపువర్తి రోడ్డుకు రు. 20వేలు. దండెపల్లి నుంచి సూరారం రోడ్డుకు రు. 25 వేలు, పోచమరంనుంచి ఎల్లాపూరం రోడ్డుకు రు. 20 వేలు. గట్టపాకనుంచి మెజ్జపల్లి రోడ్డుకు రు. 35వేలను మంజూరు చేశారు.

# ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా స్కాలర్‌షిప్

మార్కాపురం, సెప్టెంబరు 1— ఈ పట్టణంలోని రోడు, భవనాల శాఖ సూపర్ వైజరు శ్రీ ఎం. ఆర్. కృష్ణమూర్తి కుమారుడు శ్రీ ఎం. బాలసుబ్రహ్మణ్యానికి ఎం.ఇ.(ఎలక్ట్రికల్) చదవడానికి అమెరికాలోని అయోవా విశ్వవిద్యాలయంనుంచి ఆహ్వానం రాగా, గత నెల 20 వ తేదీన వెళ్ళాడు.

ఈ విద్యార్థికి ఎయోవా విశ్వవిద్యాలయం 1,600 డాలర్లు ప్రవ్యాప్తిని ఉచితంగా ఇచ్చారు. విద్యాభ్యాసానికి సుమారు 1,250 డాలర్లు పరకు ఇస్తారు.

ఈ విద్యార్థి మహోన్నత పాఠశాలలో కూడా రాష్ట్రంలో మొదటివానిగా అనంతపురం శ్రీ సాయిదాదా మహోన్నత పాఠశాల నుంచి ఉత్తీర్ణుడయ్యాడు.

ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన దరంగల్లు కాలేజీనుంచి బి. ఇ.లో విశ్వవిద్యాలయ స్థాయిలో మొదటివానిగా ఉత్తీర్ణుడయ్యాడు.

# శ్రీకాశవాణి

## శుక్రవారం సెప్టెంబర్-3

### విజయవాడ

ఉ॥ 6.10 దేవీస్తుతి, 7.15 గాంధీ మార్గం, 7.40 ప్రాంతీయ సంగీతం, 8.20 హైదరాబాద్‌వరె. మ॥11.45 చిత్రతరంగిణి, 12.40 పుష్టికరమైన ఆహారం - గోధుమ పదులు - ప్రసంగం, 1.30 విజయవాడ భారత మహిళామండలివారి తదంత కార్యక్రమం, 2.11 డి. వి. పలూస్కర్, సా॥ 5.30 హైదరాబాద్‌వరె, 6.15 పద్యపఠనం, 6.30 చిత్ర తరంగిణి, 7.15 అడుగు అముదం, గోధుమపల్లికలు - ప్రసంగం, 7.45 క్షేత్రయ్య ప్రత్యేక కార్యక్రమం, 8.00 యువవాణి, 9.15 లలిత సంగీతం, 9.30 హైదరాబాద్‌వరె

### హైదరాబాద్ - ఎ

ఉ॥ 6.10 భక్తిరంజని, 6.45 గానమధుర, 7.15 గాంధీమార్గం, 7.40 సంకీర్తనం, 8.20 వి.ఎస్. ఆనంతరావు:వీణ, మ॥ 12.40 విజయవాడవరె. 1.10 వాద్యగోష్ఠి. 130 శ్రీల కార్యక్రమం. సా॥ 5.30 విజయవాడవరె, 6.30 గ్రామసీమలు. 7.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7.45 చిత్రసీమ, 8.00 నడుస్తున్న చరిత్ర, 8.15 వి.ఎస్. ఆనంతరావు వీణ. 9.15 సంగీత తర్పణ: ఇ.ఎస్. పురుషోత్తమన్‌తో పరిశయం. 9.30 జరుపాండవాభ్యుదయం.హరికథ: వి. సుబ్రహ్మణ్యశర్మ.

### హైదరాబాద్ - బి

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 శుభోదయ ఆల్లాకేరానామ, 7.05 యువరాణి, 9.00 డి. శంకరాభరణం: జయలక్ష్మి మ॥ 2.00 ఆలీ హుసేనీ. బృందం: మహావాయ, 2.20 పిల్లిగానే, 2.30 జహినోనీ కాలియే. సా॥ 5.30 యువరాణి. 8.05 మరాఠీ కార్యక్రమం, 8.30 సుగంధసంగీత్, 9.00 పిల్లిగానే, 9.30 ఉర్దూలో కార్యక్రమం.

### మద్రాసు-ఎ

ఉ॥ 6.40 తుదిస్నాతర్‌గీత్, 

70 వ రోజు

జెమినీ సమర్పించు మధు మూవీస్

కళ్యాణ మంటపం

(ప్రార్థి రంగులచిత్రం)

దర్శక,నిర్మాత: వి.మధుసూదనరావు



చిత్రంపై అభిప్రాయ సేకరణకు, ప్రజాసందర్శనకు, బహిరంగ చర్చలకు, మేము ఆంధ్ర ముఖ్య నగరాలలో ప్రదర్శించిన సందర్భంలో మాకులభించిన ఆదరణ, అభిమానం, యువకుల ముందడుగు, మహిళల ఆత్మీయత మమ్ము ముగ్ధుల గావించినయ్.

ఈ కార్యక్రమము జయప్రదం కావటానికి అన్నివిధాలా సహకరించిన ప్రేక్షకులకు, మిత్రులకు, విద్యార్థులకు, విద్యాధికులకు, పోలీసుశాఖకు, థియేటర్ల యాజమాన్యానికి, అనితప్రభాస్, నవయుగ డిస్ట్రిబ్యూటర్సుకు, మాకృతజ్ఞతాభివందనములు-

నవయుగ


# వంశధార ప్రాజెక్టు సత్వర నిర్మాణం

## ప్రపంచబ్యాంకి సహాయాన్ని కోరాలన్న సూచనకు అసెంబ్లీలో మంత్రి అంగీకారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 1— శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు నిర్మించడానికి ప్రపంచ బ్యాంకి సహాయాన్ని కోరాలని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న చేసిన సూచనను పరిశీలించడానికి ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. సిద్దారెడ్డి అంగీకరించారు.

అసెంబ్లీలో నేడు శ్రీ ఎం. వి. పరాంకుశం స్వల్ప వ్యవధి ప్రశ్న అర్పుకు వచ్చినప్పుడు శ్రీ లచ్చన్న ఇట్టి ప్రతిపాదన చేశారు.

మంత్రి శ్రీ సిద్దారెడ్డి సమాధాన మిస్తూ ఈ ప్రాజెక్టు మొత్తం 8.64 కోట్లు ఖర్చు కాగలదని అందులో 2 కోట్లు ఖర్చు అయినదని, విధులు దాటినంతగా ఆశ్చర్యమైన ఎత్తులో దీని నిర్మాణం అయిదు లేదా ఏడు సంవత్సరాలలో పూర్తి కాగలదని తెలియజేశారు.

1970-71 వ సంవత్సరంలో ఈ ప్రాజెక్టుకు 50 లక్షలు కేటాయించగా, దాదాపు 40 లక్షల రూపాయలు పెట్టి యంత్రాలు కొనుగోలు చేసినట్టు, మిగిలిన సొమ్ముతో రోడ్డు నిర్మించినట్టు ఆయన ప్రకటించారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పెండ్లకొరినట్లు, ఒక్క పెండ్లుమాత్రమే లాగా, అది అనువైనదిగా లేదని తమకుగోవ్వట్టు. ఈ కారణంచేత ఈ సంవత్సరం అక్టోబరు అఖరు వరకు గడువులో కొత్త పెండ్లు కోరినట్టు ఆయన వెల్లడించారు.

ప్రపంచ బ్యాంకి సహాయాన్ని కోరాలని శ్రీ లచ్చన్న చేసిన సూచనగురించి ప్రస్తావిస్తూ, ప్రపంచ బ్యాంకి సరాసరి ఇండియా ప్రభుత్వానికి మాత్రమే ఋణాలు ఇవ్వగలదని, ఆ ఋణాలను ఏ ప్రాజెక్టుకు ఎంత మొత్తాన్ని కేటాయిస్తే దాని ప్రకారం రాష్ట్రాలకు కేంద్రం వంపిణీ చేస్తుప్పుడని, అందుచేత ప్రపంచ బ్యాంకి సహాయాన్ని అర్థించడంవల్ల అదనపు ప్రయోజనం తలుగబోదని, ఏమైనప్పటికీ, ప్రపంచ బ్యాంకి ఋణ సహాయాన్ని కోరవలసిందిగా తాము కేంద్రానికి సూచింతుమని మంత్రి వివరించారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టు రైతుల సమస్యలు

నిజామాబాద్ జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులో పెద్ద ఎత్తున పూడికలు చేయడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీమతి తీశ్వరిభాయి, మరి కొందరు సభ్యులు స్వల్ప వ్యవధి ప్రశ్న ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చారు.

ఇరిగేషన్ మంత్రి ఈ రిజర్వాయర్‌లో పూడికలు పెద్దగా వున్నవనే విషయాన్ని అంగీకరించారు.

ఈ కారణంవల్ల రిజర్వాయర్ నుంచి విడుదలచేసిన నీరు ప్రాజెక్టుకింద 2,32,000 ఎకరాం ఆయకట్టుకు చాలడంలేదని, నీటి సప్లయి క్రమంగా తగ్గుతున్నదని, ప్రస్తుతం సరఫరాఅవుతున్న నీరు 1 60,000 ఎకరాలకు మాత్రమే సరిపోతుందని ఆయన చెప్పారు.

నిజాంసాగర్ నుంచి పూడికలను పూర్తిగా తొలగించడానికి కొన్నికోట్ల రూపాయలు ఖర్చు కాగలదని, అందుచేత రిజర్వాయర్‌ను పునర్నిర్మించడానికి మూడు కోట్ల వ్యయంతో కూడిన పథకాన్ని ప్రభుత్వం చేపట్టినదని, ఈ పథకం ప్రకారం రిజర్వాయర్ కట్ట ఎత్తుకూ పెంచడం జరగాలదని, ఇందు నిమిత్తం ఖర్చుకాగల సొమ్మును రైతుల నుంచి అభివృద్ధి చిహ్నం రూపంలో వసూలు చేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని ఆయన ప్రకటించారు.

ఈ కార్యక్రమానికి బడ్జెట్టులో నిధులు లేవు. ఈ ఏడాదిగాని ఎంత సొమ్మును కేటాయించారని శ్రీ జి. రామారావు అడుగగా, ప్రత్యేకంగా ఇందు నిమిత్తం కేటాయింపు జరగలేదని కాని, ప్రాంతీయ సంఘం తన ప్రత్యేక నిధులనుంచి 25 లక్షల రూపాయలను కేటాయించగా, నిధులు పదికొండు లక్షల రూపాయలను మాత్రమే వినియోగించినట్టు మంత్రి చెప్పారు.

కాల్వల నుంచి ఊట హెచ్చుగా వుండడంవల్ల పైర్లకు కేవలం నష్టం కలిగినట్టు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిర్మాణం చేశారు.

## మంగళగిరి వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం

శ్రీ టి. నాగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి సమాధానమిస్తూ, మంగళగిరి వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మించే ప్రతిపాదనను తప్పక ప్రణాళికలో చేర్చినట్టు వెల్లడించారు.

## రాష్ట్రంలో తలసరి పన్ను

శ్రీ ఎన్. వేమయ్య అడిగిన ప్రశ్నకు ఆర్థికమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి సమాధానమిస్తూ, రాష్ట్రంలో ప్రస్తుతం తలసరి పన్ను 28.79 రూపాయలని చెప్పారు

తలసరి పన్ను మన రాష్ట్రంలో కంటె కొన్ని ఇతర రాష్ట్రాలలో-మహారాష్ట్ర, హైదరాబాదు, కేరళ, తమిళనాడు మొదలైన రాష్ట్రాలు హెచ్చుగా వుందని ఆయన చెప్పారు.

## కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి వ్యవహారం

మచిలీపట్టణంలోని కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకిలో నిధుల దుర్వినియోగం కేసు వివరాల గురించి అవకాశాలపై తీసికొన్న చర్యల గురించి శ్రీ ఆర్. మహాసంద ప్రశ్నకు సమాధానంగా సహకార మంత్రి శ్రీ రొంపా నారపరెడ్డి తెలియజేశారు.

## శ్రీ సుకుమార్ రాయ్ మృతి

కలకత్తా, సెప్టెంబర్ 1— పశ్చిమ బంగ్లా కాంగ్రెసు నాయకుడు శ్రీ సుకుమార్ రాయ్ నిన్న ఉదయం ఇక్కడి ఆసుపత్రిలో మరణించారు. ఈయన వయస్సు 61 సంవత్సరాలు.

ఈయన బంగ్లా కాంగ్రెసు సంస్థాపకులలో ఒకరు. అవివాహితుడు. ఈయన పార్టీ నుంచి విడిపోయి, మే నెలలో విప్లవ బంగ్లా కాంగ్రెసును స్థాపించారు.


## సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో చిత్ర చికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు పెక్స్‌పెషలిస్టును సంప్రదించండి. (20 సంవత్సరాల అనుభవం)

డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిష్టర్డు) పీనసము నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకొని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును.

సంప్రదించువేళలు ఉ॥ 8-00నుండి 1-00 గంట సా॥ 4-00 నుండి రాత్రి 9-30 వరకు.

రాయ్ మెడికల్ హాల్

బ్రాంచి ఆఫీసు మొదటి అంతస్తు, గాంధీనగరం. (అలంకార్ టాకీస్ ఎదుట) విజయవాడ-3.

హెడ్ ఆఫీసు: మొదటి అంతస్తు, పెయింట్ మేరీ రోడ్ (మనోహర్ టాకీస్‌వద్ద) సికింద్రాబాద్ (ఫోను 72184).


# క్రీడాభిరామం

## స్టేట్ బ్యాంకి ఇంటర్ సర్కిల్ క్రికెట్ పోటీలు

### మద్రాసు మొదటిఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 132

హైదరాబాద్, సెప్టెంబర్ 1— ఇక్కడ జరుగుతున్న స్టేట్ బ్యాంకి ఇంటర్ సర్కిల్ క్రికెట్ చాంపియన్స్ మూడు రోజుల పోటీలో నిన్న మొదటి రోజున మద్రాసు సర్కిల్ ఏడు వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది.

అహమ్మదాబాద్ సర్కిల్ మొదటి ఇన్నింగ్స్‌లో 155 పరుగులు చేసింది.

## భారత ఫుట్‌బాల్ జట్టు సోవియెట్ పర్యటనకు సన్నాహాలు

కలకత్తా, సెప్టెంబర్ 1— రష్యాలో పర్యటించబోయే భారత ఫుట్‌బాల్ జట్టుకు ఎన్నికకాగల క్రీడాకారులను శిక్షణకు పంపేనిమిత్తం భారత ఫుట్‌బాల్ సంఘం (పశ్చిమ బెంగాల్) గౌరవ కార్యదర్శి శ్రీ టి. ఎన్. దత్తా నిన్న 18 మంది బెంగాల్ ఆటగాళ్ళ పేర్లను ప్రకటించారు.

ఈ క్రీడాకారులను రేపు శిక్షణ నిమిత్తం కలకత్తా పంపుతారు.

12 వ తేదీన భారతజట్టు సోవియెట్ యూనియన్ వెడుతుంది. తిరిగి అక్టోబరు ఏడవ తేదీన వస్తుంది.

## సదరన్ కమాండ్ బాస్కెట్ బాల్ పోటీలో బి డివిజన్ గెలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 1— తిరుమలగిరి ఇ.ఎమ్.ఇ. సెంటర్‌లో జరుగుతున్న సదరన్ కమాండ్ బాస్కెట్ బాల్ లీగ్ చాంపియన్‌షిప్ పోటీలలో బి డివిజన్ జట్టు సి డివిజన్‌ను 62-61 పాయింట్లతో ఓడించింది.

రెండు జట్లమధ్య పోటీ హోరాహోరీగా జరిగింది.


తిరుపతి ప్రతాప్ టాకీస్‌లో

234

జగపతి ఆర్ట్ పిక్చర్స్

పిచ్చిరాజు

(జానపద చిత్రం)

నిర్మాత-దర్శకుడు:



# రేపే విడుదల

ఈ దిగువ కేంద్రాలలో

ఉదయం 10 గం॥ 42 ని॥ ల ఆట తో ప్రారంభం

| | | |
|---|---|---|
| విజయవాడ | — | వినోదా పిక్చర్ ప్యాలెస్ |
| గుంటూరు | — | కృష్ణమహల్ |
| విశాఖపట్నం | — | నవరంగ్ థియేటర్ |
| రాజమండ్రి | — | శ్యామలా టాకీస్ |
| కాకినాడ | — | విజై టాకీస్ |
| నెల్లూరు | — | శ్రీరామ్ (A.C.) |
| తెనాలి | — | రాజ్యం పిక్చర్ ప్యాలెస్ |
| ఏలూరు | — | శ్రీ వెంకటేశ్వర టాకీస్ |
| భీమవరం | — | శ్రీనివాసమహల్ |
| మచిలీపట్నం | — | శ్రీ వెంకటేశ్వర టాకీస్ |
| గుడివాడ | — | నీలామహల్ |
| శ్రీకాకుళం | — | శ్రీనివాసమహల్ |
| అమలాపురం | — | థియేటర్ డీలక్స్ (శ్రీ వెంకటేశ్వర) |
| తణుకు | — | శ్రీ వెంకటేశ్వర టాకీస్ |
| తాడేపల్లిగూడెం | — | విజయ టాకీస్ |
| అనకాపల్లి | — | ప్రమీలా మహల్ |
| చీరాల | — | మోహన్ థియేటర్ |
| ఒంగోలు | — | శ్రీరామ్ పిక్చర్ ప్యాలెస్ |
| పాలకొల్లు | — | రత్నం టాకీస్ |
| రావులపాలెం | — | శ్రీనివాస పిక్చర్ పాలెస్ |
| ★ | ★ | ★ |
| హైదరాబాద్ | — | బసంత్ / అప్సర |
| సికిందరాబాద్ | — | ప్యారడైజ్ |
| వరంగల్ | — | రాజరాజేశ్వరి టాకీస్ |
| ఖమ్మం | — | శ్రీనివాసమహల్ |
| నిజామాబాద్ | — | పిక్చర్ ప్యాలెస్ |
| ★ | ★ | ★ |
| తిరుపతి | — | మహావీర్ |
| అనంతపురం | — | నీలం థియేటర్ |
| కర్నూలు | — | నౌరంగ్ టాకీస్ |
| కడప | — | రౌనఖ్ పిక్చర్ ప్యాలెస్ |
| బళ్ళారి | — | ముబారక్ టాకీస్ |
| విజయనగరం | | (త్వరలో) |

బాబు పిక్చర్స్

# బంగారుతల్లి

దర్శకత్వం: చాణక్య

నిర్మాతలు: చేగొండి హరిబాబు నాయుడు శేషగిరిరావు

సంగీతం: యస్. రాజేశ్వరరావు

లక్ష్మీ ఫిల్మ్స్

LAKSHMI



అందరికీ రాం! రాం!
కొందరికీ ఢాం! ఢాం

6 వ వారం

మాఅమ్మ వన్నూ వదిలిపోతే ఢాంఢాం
నేను వెతుకుతూ వెళ్లాను ఢాంఢాం
మా చుట్టాల ఇంటికి ఢాంఢాం
రైలు కూత తీసుకెళ్లె ఢాంఢాం

చుట్టాలుకాదు వాళ్లు ఢాంఢాం
గుంటనక్కలంది వాళ్లంతా ఢాంఢాం
వదలగొట్టి వాళ్ల తిక్క ఢాంఢాం!
అమ్మకోసం వెతికాను ఢాంఢాం

దారిలో ఒక మంచి తాత ఢాంఢాం
వాకు తోడు దొరికాడు ఢాంఢాం
ఇద్దరమూ ఇంచక్కా ఢాంఢాం
కలిసి మెలిసి ఉన్నాము ఢాంఢాం

లాటరీ టిక్కెట్టు ఢాంఢాం
నేనొక్కటి కొన్నాను ఢాంఢాం
ఎన్నెన్నో లక్షలూ ఢాంఢాం
లాటరీలో వచ్చాయి ఢాంఢాం!

చిట్టెమ్మ వచ్చింది ఢాంఢాం
టిక్కెట్టుకై వెతికింది ఢాంఢాం
దాన్ని తేలు కుడితేసు ఢాంఢాం
విడుస్తూ పోయింది ఢాంఢాం!!

చిట్టెమ్మ పోతేసు ఢాంఢాం
బంగారు వచ్చాడు ఢాంఢాం,
బెదిరించబోయాడు ఢాంఢాం,
బోల్తా పడ్డాడు ఢాంఢాం!!

బంగారు పోతేను ఢాంఢాం!
పత్తిగాడు వచ్చాడు ఢాంఢాం,
బరగాడు పాడ్జి తంతె-ఢాంఢాం
కంగారై పోయాడు ఢాంఢాం!

పత్తిగాడు పోతేను ఢాంఢాం
సుబ్బిగాడు వచ్చాడు ఢాంఢాం!
వాడేదో వాగితేసు ఢాంఢాం
వాణ్ణి వాయించి పంపారు ఢాంఢాం!!

సుబ్బిగాడు పారిపోతే ఢాంఢాం
క్లబ్బు రొచ్చురొచ్చింది ఢాంఢాం!
చిట్టెమ్మతో గంతులేసే ఢాంఢాం
చివరికది చిత్తయ్యేను ఢాంఢాం!!

అ-మాయలాడి పోతేసు ఢాంఢాం!!
మాయ సన్యాసి వచ్చాడు ఢాంఢాం!
వాకు మస్కా ఇవ్వబోతె ఢాంఢాం
వాడి మత్తు వదలగొట్టాను ఢాంఢాం!!

మతిపోయి వాడుపోతే ఢాంఢాం
పోలీసు మామ వచ్చె ఢాంఢాం!
మామఇంట వేసుంటే ఢాంఢాం
మా బంధువులు వచ్చారు ఢాంఢాం!!

ఈ రాబందులకి బుద్ధిచెప్పి ఢాంఢాం!!
బయటికెళ్లగొట్టాను ఢాంఢాం!
ఆఖరికి అమ్మ దొరికె ఢాంఢాం
మా నాన్నకూడా వచ్చాడు ఢాంఢాం!!

టిక్కెట్టుకై ఎందరో ఢాంఢాం
ఖరతో వెంటపడిరి ఢాంఢాం!!
చివరికి అందరికీ రాంరాం
రాంరాం రాంరాం ఢాంఢాం!!

శ్రీకల్పనాలయా

# ఖిలేపా

దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు

నిర్మాత-వాసంతి B.A

శ్రీగిలింస్

SUVAKINA

Geetha


Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd, Vijayawada-2, Editor : Narla Venkateswara Rao